ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
పేజీలు : 8
సంపుటి : 4
సంచిక : 18
సోమవారం 28 జూలై 2025 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టు డ్రా



07

## రేవంత్‌రెడ్డి కమీషన్ల పాలన

### డబ్బుల కోసమే పని చేస్తున్న కాంగ్రెస్ నేతలు

టెక్స్ టైల్స్ టెండర్ల పేరుతో 170కోట్లు దోపిడీ
ఓట్ల సమయంలోనే రేవంత్‌కు రైతులపై ప్రేమ
స్థానిక ఎన్నికల లబ్ధికే రైతు బంధు వినియోగం
కాంగ్రెస్ పాలనలో ఎరువులు గగనమే
కర్రు కాల్చి వాతపెడితేనే దారికొస్తారు.
పరకాల గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో కేటీఆర్



**రోమింగ్ న్యూస్, పరకాల :** కమీషన్లు వచ్చే చోటనే కాంగ్రెస్ పాలకులు పనిచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పాలకులు డబ్బులు దండుకోవడానికే పనిచేస్తున్నారని కాకతీయ టెక్స్టైల్ పార్క్ టెండర్ పేరుతో 7170కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. గిఫ్ట్ ఏ స్మైల్

మిగతా 2 లో



# చోళుల కాలం ఒక స్వర్ణయుగం

## చోళ రాజులు ప్రజాస్వామ్యానికి ఆద్యులు



భారత చరిత్రలో చోళుల కాలం ఒక స్వర్ణయుగమని ప్రధాని మోడీ అన్నారు. చోళ రాజులు ప్రజాస్వామ్యానికి ఆద్యులు అని, వారి కాలంలోనే ఇక్కడ తొట్టతొలి సారిగా ప్రజాస్వామ్య విలువలు పాటిస్తూ ఎన్నికలు నిర్వహించారని వివరించారు.

వీరి హయాంలోనే
తొలిసారి ఎన్నికల నిర్వహణ
చోళరాజుల స్ఫూర్తితో ముందుకు
తమిళనాడులో రాజరాజ రాజేంద్రుల విగ్రహాలు ఏర్పాటు చేస్తాం
అన్బే శివం' అని నమ్మితే సమస్త సమస్యలకు పరిష్కారం
బృహదీశ్వరాలయంలో తమిళ సంప్రదాయ దుస్తుల్లో మోడీ పూజలు
140 కోట్ల ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించా: ప్రధాని మోడీ



## హరిద్వార్ ఆలయంలో తొక్కిసలాట..

ఆరుగురు భక్తులు మృతి
25 మందికి పైగా గాయాలు

.. వివరాలు 4లో



## నేడు లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చ

కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జైశంకర్లు మాట్లాడే చాన్స్
విప్లలుజారీ చేసిన అధికార, ప్రతిపక్షాలు

.. వివరాలు 4లో




## పైరసీకి పాల్పడితే మూడేండ్ల జైలు

.. వివరాలు 4లో

## కాళేశ్వరం నివేదిక సిద్ధం!



రేపో, మాపో
ప్రభుత్వానికి అందజేత
అనంతరం కేబినెట్ సబ్ కమిటీ ఎదుటకు..
ఆ తర్వాత అసెంబ్లీలో చర్చ
రాష్ట్రానికి చేరుకున్న జస్టిస్ పీసీ ఘోష్

02

## స్పేస్ సైన్స్‌పై అందరికీ ఆసక్తి పెరిగింది..

సరికొత్త ఆవిష్కరణలకు వేదిక ఇదే
23న నేషనల్ స్పేస్ డే జరుపుకుందాం
మన్ కీ బాత్ 124వ ఎపిసోడ్ ప్రసారం
ఐఎస్ఎస్‌కు వెళ్లి శుభాన్షు తిరిగి రావడం గర్వకారణం

04

# అది ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్

బీసీ జాబితా నుంచి ముస్లింలను తొలగించేదాకా ఉద్యమం
సీఎం రమేశ్ చెప్పింది కరెక్ట్..
కేటీఆర్ చర్చకు సిద్ధమా?
రాష్ట్రంలో బీఆర్ఎస్ పనైపోయింది
పెద్దమ్మ గుడి కూల్చివేత దుర్మార్గం
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

02





## రేవ్ పార్టీ భగ్నం

కొండాపూర్లో..
ఏపీకి చెందిన తొమ్మిది మంది అరెస్ట్
పరారీలో ఇద్దరు
1.91 గ్రాముల డ్రగ్స్ స్వాధీనం
ఓజీ కుష్ గంజాయి పటివేత
నాలుగుకార్లు 11 సెల్ ఫోన్లు స్వాధీనం

.. వివరాలు 2లో

## వర్షాల వేళ అధికారులు అప్రమత్తంగా ఉండండి




ముంపు ప్రాంతాల్లో తాత్కాలిక శిబిరాలను రెడీ చేయండి
గతేడాది పరిస్థితులు పునరావృతం కావొద్దు
రైతులకు ఎరువుల ఇబ్బందులు లేకుండా చూడండి
సమీక్ష సమావేశంలో మంత్రుల కీలక ఆదేశాలు

03

## యూరియా కొరతకు కాంగ్రెస్ కారణం



12 లక్షల మెట్రిక్ టన్నులు అందించిన కేంద్రం
అవసరం కంటే 3 లక్షల మెట్రిక్ టన్నులు అదనం
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆగ్రహం

02

## గురుకులంలో ఫుడ్ పాయిజన్

110 మంది విద్యార్థినులకు అస్వస్థత

నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలో ఘటన
ఆస్పత్రిలో బాధితులకు మంత్రి జూపల్లి, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రుల పరామర్శ

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
28 జూలై
2025



# నేడు కేబినెట్ భేటీ

## స్థానిక సంస్థల ఎన్నికలు, సిగాచి నివేదిక, గోశాల పాలసీపై చర్చ



హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ భేటీ సోమవారం సచివాల యంలో జరగనుంది. మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే ఈ సమావేశంలో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, ఆర్డినెన్స్ ప్రస్తుత పరిస్థితి, ప్రభుత్వ పరంగా ఏ విధంగా వ్యవహరించాలనే దానిపై చర్చించనున్నట్లుగా సమాచారం. దీనితో పాటు నీటిపారుదల ప్రాజెక్టులపై చర్చించే అవకాశం కూడా ఉంది. మెడికుంట వాగు, దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు పనుల అంచనాల సవరణ, సదర్ మట్ బ్యారేజి, సీతారామ ప్రాజెక్టు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు పనులు, మోటార్ వెహికిల్ టాక్స్ ) అమైండ్ మెంట్ యాక్ట్ తదితర అంశాలపై గోశాల పాలసీ చర్చించనున్నారు. ఇప్పటికే సిద్ధం అయిన నేపథ్యంలో దీనిపై క్యాబినెట్ లో చర్చించి ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. వాస్తవంగా ఈనెల 25న జరగాల్సిన క్యాబినెట్ సమా వేశాన్ని సీఎం ఢిల్లీ పర్యటన సందర్భంగా వాయిదా వేశారు. సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాద ఘటనపై ప్రభుత్వం నియ మించిన కమిటీ ఇచ్చిన నివేధికను ఈ క్యాబినెట్ లో ప్రవేశ పెట్టనున్నారు. భవిష్యత్లో ఇటువంటి ఘటనలు జరగ కుండా ఉండేందుకు తీసుకోవాలి 15 చర్చలపై ఈ సమావేశంలో చర్చించను న్నారని సమాచారం.

# కాళేశ్వరం నివేదిక సిద్ధం!

**రేపో, మాపో ప్రభుత్వానికి అందజేత**

**అనంతరం కేబినెట్ సబ్ కమిటీ ఎదుటకు..**

**ఆ తర్వాత అసెంబ్లీలో చర్చ.. రాష్ట్రానికి చేరుకున్న జస్టిస్ పీసీ ఘోష్**



**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ కోసం నియ మించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేది కను సిద్ధం చేసింది. ఈ నెలాఖరుతో కమిషన్ గడువు ముగియనుండటంతో రేపో, మాపో ప్రభుత్వానికి రిపోర్టు సమర్పించనున్నది. ఈ నేపథ్యంలో జస్టిస్ పీసీ ఘోష్ ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ చేరుకున్నారు. నివేది కకు తుది మెరుగులు దిద్ది ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమయం ఇవ్వగానే రిపోర్టు సమర్పించనున్నారు.

**116 మందికి పైగా విచారణ**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోని లోపాలు, వాటికి బాధ్యులు, తదితర వాటిపై విచారణ చేసి నివేదిక ఇవ్వాల్సిందిగా సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ను ప్రభుత్వం 2024లో ఏర్పాటు చేసింది. ఆనాటి నుంచి ఆయన 116 మందికి పైగానే విచారించారు. ఇందులో ఇంజినీర్లు, ఈఎన్సీ, ఐఏఎస్అధికారులు ఉన్నారు. నాటి సీఎం, మంత్రులను సైతం విచారించి వారి వాద నలను విన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవోలు, ఒప్పందాలు, నిధుల విడుదల, తదతరాలను పరిశీలించి 300పైగా పేజీలతో నివేదికను సిద్ధం చేశారు. ఈ నివేదికను ప్రభుత్వానికి అందించిన తర్వాత సర్కారు.. కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయనుంది. మంత్రివర్గ ఉప సంఘం దానిని అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందించనుంది. అనంతనం దానిని కేబినెట్లో చర్చించి అసెంబ్లీ ముందు ఉంచనున్నది. అసెంబ్లీలోనూ చర్చించిన అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశముంది. ఇప్పటికే ఎన్డీఎస్ఏ నివేదిక, విజిలెన్స్ నివేదికలతో ఇంజినీ ర్లకు పదోన్నతులు నిలిచిపోయాయి. రాబోయే రోజుల్లో జస్టిస్పీసీ ఘోష్నివే దిక ఆధారంగా ఎవరిపై చర్యలుంటా యన్నది ఆసక్తికరంగా మారింది.

# యూరియా కొరతకు కాంగ్రెస్ కారణం

**12 లక్షల మెట్రిక్ టన్నులు అందించిన కేంద్రం**

**అవసరం కంటే 3 లక్షల మెట్రిక్ టన్నులు అదనం**

**బ్లాక్లోకి తరలిస్తున్న కాంగ్రెస్ నాయకులు**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆగ్రహం**



**జోగులాంబ గద్వాల :** రాష్ట్రంలో ఎరువుల కొరత కేవలం కాంగ్రెస్ నాయకుల ప్రమేయంతో బ్లాక్ మార్కెట్ కు పోయిందని, అందుకే రాష్ట్రం లో యూరి యా కొరత తో రైతులు ఇబ్బందులు పడుతు న్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. ఆదివారం గద్వాల పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్హాల్ లో కార్య ప్పుడు మహేశానికి నగర్ ఎంపీ గా హాజర్ డీకే అరుణతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఎక్కువ మంది రైతులు చనిపోయారని ఆరోపించారు.

**అవసరం కంటే అధికంగా ఇచ్చిన కేంద్రం..**

తెలంగాణ రాష్ట్రానికి కావాల్సిన ఎరువులు తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నులకు పైగా అవసరం కాగా కేంద్ర ప్రభుత్వం అదనంగా 12 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందించిందని బీజేపీ స్టేట్ చీఫ్ రామచంద ర్ రావు అన్నారు. దీనికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చర్చకు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ మార్కెట్ కు, ఇతరు. నేనరాలు కొన్నడ లేని అన్నారు. ఎరువుల కొరత కేవలం తెలంగాణ లోనే ఎందుకు ఉందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో రైతులతో ప్రభుత్వానికి వ్యతిరేక భావన వస్తుందని కేవలం కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బద్నాం చేస్తున్నార న్నారు. గద్వాల జిల్లాలో పత్తి సీడ్ హబ్ గా ఉందని, కానీ ప్రభుత్వం సీడ్ పండించే రైతులకు ఎలాంటి మద్దతు ఇవ్వడం లేదని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, భరత్ కుమార్, బండల వెంకట్రాములు, అప్పర్ పాషా, జయశ్రీ, రామచంద్ర రెడ్డి, స్నిగ్ధ రెడ్డి, శివా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి కమీషన్ల పాలన

మొదటి పేజీ తరువాయి




కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా పరకాలలో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో మహిళ లకు కేటీఆర్ కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పరకాలలో జరుగుతున్న అవి నీతిపై అసెంబ్లీలో నిలదీస్తామని తెలిపారు. ఆరు గ్యారెంటీలని చెప్పి కాంగ్రెస్ నేతలు ప్రజలను బురిడీ కొట్టించారని కేటీఆర్ ఆరోపించారు. ఇంట్లో ఉన్న అత్తా కోడళ్లకు పింఛన్లు ఇస్తామని రేవంత్ రెడ్డి మోసం చేశారని అన్నారు. అత్తకు రూ.4వేలు, కోడలికి రూ.2500 ఇస్తామని.. ఇచ్చిందే లేదన్నారు. ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి

50వేల చొప్పున రేవంత్ రెడ్డి బాకీ ఉన్నారని అన్నారు. కల్యాణలక్ష్మి కింద తులం బంగారం అని చెప్పి మభ్యపెట్టారని మండిపడ్డారు. రైతుబంధు 715వేలు ఇస్తామని రెండు నెలలు ఎగ్గొట్టారని అన్నారు. ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఇస్తోందని తెలిపారు. సమయం దొరికినప్పుడే కాంగ్రెస్ నేతలకు వాత పెట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నేతల బెదిరింపులకు ఎవరూ భయపడొద్దని స్పష్టం చేశారు. కర్రుకాల్చి వాత పెట్టకపోతే కాంగ్రెస్ నేతలకు బుద్ధిరాదని అన్నారు.

**రేవంత్ పాలనలో ఎరువుల కోసమూ అవస్థలే..**

బీఆర్ఎస్ హయాంలో ఎరువుల కోసం క్యూలైన్లో నిల బడిన రోజులు ఉన్నాయా అని కేటీఆర్ ప్రశ్నించారు. పరకాలకు వస్తుంటే పలుచోట్ల రైతులు క్యూలైన్లో నిలబడి కనిపించారని తెలిపారు. ఈ ముఖ్యమంత్రికి సమయానికి యూరియా ఇచ్చే సోయి లేదని విమర్శిం చారు. కోటిమందిని కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయని అన్నారు. గృహలక్ష్మీ పథకం కింద పరకాల మహిళ లకు 3వేల ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. పథకం పేరు మార్చి లబ్దిదారులకు ఇళ్లు మంజూరు భారత రాష్ట్ర సమితి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరినప్పటికీ పట్టించు కోలేదని పేర్కొన్నారు. పరకాలలో ఉన్న 3వేల మందికి లబ్ధి చేకూరే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలి..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన తీర్పిస్తే ప్రభుత్వం దిగి వచ్చి పథకాలు అమలు చేస్తుందని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇంటికి వచ్చిన మన బీఆర్ఎస్ నాయకులను ఆదరించాలని కోరారు. కేసీఆరే వచ్చిందని కడుపులో పెట్టుకుని చూసుకోవాలన్నారు.

# అది ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్

**బీసీ జాబితా నుంచి ముస్లింలను తొలగించేదాకా ఉద్యమం**

**సీఎం రమేశ్ చెప్పింది కరెక్ట్..**

**కేటీఆర్ చర్చకు సిద్ధమా?**

**రాష్ట్రంలో బీఆర్ఎస్ పనైపోయింది**

**పెద్దమ్మ గుడి కూల్చివేత దుర్మార్గం**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్ :** కాంగ్రెస్ ఇచ్చేది బీసీ డిక్లరేషన్ కాదని, ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్ అని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్ర ఆస్పత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్ నూతన భవనాన్ని ఆయ న ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బీసీ ముసుగులో వంద శాతం ర్వేషన్లను అమలు చేసే కుట్రకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపిందన్నారు. తెలంగాణలో హిందువులను మైనారిటీలుగా చేసే కుట్ర జరుగు తోందని చెప్పారు. ఈ కుట్ర అడ్డుకోకుంటే దేశ మంతా విస్తరించే ప్రమాదం ఉందని అన్నారు.

సీఎం రమేశ్ చెప్పింది కరెక్ట్.. కేటీఆర్ చర్చకు సిద్ధమా?

సీఎం రమేష్ వ్యాఖ్యలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధం లేదని, బీజేపీ లో బీపర్ఎస్ చేరికపై సీఎం రమేశ్ చెప్పింది నిజమే అని, అది తప్పని నిరూపించే దమ్ము కేటీ ఆర్ కు ఉందా? అని బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. సీఎం రమేశ్ను కరీంనగరు ఎఎ తీసుకొచ్చే బాధ్యత తనదని, చర్చకు కేటీఆర్ సిద్ధమా? అని సవాల్ చేశారు. దమ్మంటే టైమ్స్, బేట్ కేటీబర్ ఫిక్స్ చేయాలని అన్నారు. వీఆర్ఎస్" పార్టీని నడిపే స్థితిలో పార్టీలో ఎవరూ లేరని అందుకే బీజేపీలో విలీనం చేస్తామని గతంలో ఒప్పం దానికి వచ్చారని చెప్పారు. విలీనం, వారసత్వ రాజకి యాలకు బీజేపీ వ్యతిరేకమని, అందుకే తిరస్కరించా మని చెప్పారు. నిజామాబాద్ సభలో ప్రధాని మోదీ ఇదే చెప్పారని గుర్తు చేశారు.

**రాష్ట్రంలో బీఆర్ఎస్ పనైపోయింది!.**

రాష్ట్రంలో బీఆర్ ఎస్ పనైపోయిందని కేంద్ర మాంత్రి బండి సంజయ్ అన్నారు. వీర్ఎస్ ను సడులేక కేసీఆర్ చేతులెత్తేశారన్నారు. ఆ పార్టీ పూర్తిగా " అవినీతి ఓ బిలో కూరుకుపోయిందని మందివకారు. ఆంధ్రోశంతోనే కేటిఆర్ ఇష్టానుసారం మాట్లాడుతు న్నారని, సీఎంను హౌ లే అంటూ తడుతున్నా స్పందించలేని దద్దమ్మలు కాంగ్రెస్ నేతలు అని ధ్వజమెత్తారు. సోషల్ మీడియా ద్వారా మోడీ తోసహా బీజేపీ నేతలపై దుష్ప్రచారం చేస్తున్నారని. ఇకపై దుష్ప్రచారం చేస్తే అంతు చూస్తామని హెచ్చరించారు.

**బీసీ జాబితా నుంచి ముస్లింలను తొలగించేదాకా ఉద్యమం**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే బీజేపీ మద్దతు ఇస్తుందని బండి సంజయ్ కుమార్ అన్నారు. ముస్లిం రిజర్వేషన్లను బీసీ జాబితా నుంచి తొలగించేదాకా ఉద్యమిస్తామన్నారు. మన్నారు. ప్రధాని మోదీ కన్వర్టెడ్ బీసీ అయితే. రాహుల్ గాంధీది ఏ కులం? "ఏమతం? అని ప్రశ్నించారు. రాహుల్ తల్లి క్రిస్టియన్, తాత ముస్లిం నుండి నేరుపడ్డ పార్క్ మతస్తుడు అని అంటూ అందుకే హిందుత్వము ధ్వంసం చేస్తా మని విషం కక్కుతు న్నాడన్నారు. కరీంనగర్ జిల్లా అసుపత్రిలో రూ.23.75 కోట్లకేంద్ర నిధులతో క్రిటికల్ కేర్ బ్లాక్ యూనిట్ ను నిర్మించారన్నారు. వైద్య విద్యా రంగాలకు మోడీ అత్యధిక ప్రాధాన్యతనిస్తోంద న్నారు. యూపీఏ తో పోలిస్తే మూడు రెట్ల నిధులు అధికంగా వైద్య రంగానికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చిందని గుర్తు చేశారు.

**పెద్దమ్మ గుడి కూల్చివేత దుర్మార్గం**

జూబ్లిహిల్స్ లో ఉన్న పెద్దమ్మ గుడి కూల్చివేత దుర్మార్గమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల కోసమే పెద్దమ్మ గుడి కూల్చివేతకు పాల్ప డుతున్నట్లు ఆరోపించారు. కేవలం 30 శాతం ముస్లిం ఓట్ల కోసం కాంగ్రెస్ కుట్రలు చేస్తోందన్నారు. తక్షణమే బాధ్యులైన అధికా రులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే హిందువుల దమ్మేందో. చూపిస్తామని హెచ్చరించారు

# నగరం నడిబొడ్డున.. వీర్యం, అండాల దందా!

**హైదరాబాద్‌లోని ఇండియన్ స్పెర్మ్‌టెక్ క్లినిక్‌లో**

**సేకరించి.. అహ్మదాబాద్‌కు తరలింపు**

**డిమాండ్‌ను బట్టి డోనర్లకు రూ.4 వేల దాకా!**

**పోలీసులకు సమాచారం.. ఏడుగురి అరెస్ట్**

**అడ్డగుట్ట, జూలై 27 :** డబ్బు ఆశ చూపించి హైదరాబాద్‌లో పురుషుల నుంచి వీర్యాన్ని, మహిళల నుంచి అండాలను సేకరించి.. అహ్మదాబాద్‌లో ఫెర్టిలిటీ సెంటర్‌కు తరలిస్తున్న ముఠాలో ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. 'ఇండియన్ స్పెర్మ్‌టెక్' పేరుతో వారు నిర్వహిస్తున్న స్పెర్మ్ బ్యాంకులోని యంత్రాలు, రిజిస్టర్లతో పాటు సరగసీ అప్లికేషన్లనూ స్వాధీనం చేసుకున్నట్టు డీసీపీ రష్మి పెరుమాళ్ వెల్లడించారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్ సమీపంలోని బ్లూ సీ హెూటల్‌పై అంతస్తులో ఇండియన్ స్పెర్మ్‌టెక్ క్రయోసిస్టం క్లినిక్ ఉంది. దాని యజమాని పంకజ్ సోనీ. అతడు కొంతమందిని తన వద్ద ఉద్యోగులుగా, ఏజెంట్లుగా టెక్నీషియన్‌లుగా నియమించుకున్నాడు. వారి సహకారంతో.. వయసులో ఉన్న స్త్రీ, పురుషులకు డబ్బు ఆశ చూపించి వారి నుంచి వీర్యం, అండాలను సేకరిస్తున్నారు. సేకరించిన అండాలను, వీర్యాన్ని అహ్మదాబాద్‌లోని ఒక ఫెర్టిలిటీ సెంటర్‌కు తరలిస్తున్నారు. స్పెర్మ్, అండాలు ఇస్తున్న డోనర్స్‌కు డిమాండ్‌ను బట్టి రూ.వెయ్యి నుంచి రూ.4 వేల దాకా చెల్లిస్తున్నారు. ఈ అక్రమ దందా గురించి విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి.. స్పెర్మ్‌టెక్ మేనేజర్ పంకజ్ సోనీ, క్యాషియర్ సంపత్, ఉద్యోగులు (ఏజెంట్లు) శ్రీను, జితేందర్ కుమావత్, శివ (బ్రోకర్), మణికంఠ (బ్రోకర్), కన్నారీ బరో (ఎగ్ డోనర్)లను అరెస్టు చేశారు.

# అనునిత్యం ప్రజల కోసమే తపించారు!

## దేశ రాజకీయాల్లో జైపాల్‌రెడ్డి ఉన్నత శిఖరం: సీఎం రేవంత్

**హైదరాబాద్, జూలై 27:** దేశ, రాష్ట్ర రాజకీయాల్లో జైపాల్‌రెడ్డి ఒక ఉన్నత శిఖరమని.. ప్రజాస్వామ్యం, రాజకీయాల పట్ల లోతైన అవగాహన ఉన్న వ్యక్తి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సీఎం నివాళులర్పించి.. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రతి అంశంపై అద్భుతమైన వాగ్ధాటి, చతురత జైపాల్ సొంతమని.. విద్యార్థి నాయకుడిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అనునిత్యం ప్రజల కోసమే పనిచేశారని కొనియాడారు.

తెలంగాణ రాష్ట్ర సాకారంలో జైపాల్‌రెడ్డి పోషించిన పాత్రను ప్రజలు మరిచిపోలేరని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో ఎన్నడూ విలువల విషయంలో రాజీపడలేదని, నిష్కళంక నేతగా, విలువలకు ప్రతీకగా నిలిచారని చెప్పారు. ఆయన ఆశయాలను, ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళిగా సీఎం పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటు మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయనకు సీఎం నివాళులర్పించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
28 జూలై
2025





# బీసీ సంఘం మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా కేశవనాదం గౌడ్



ఉప్పల్,రోమింగ్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా పీర్జాదిగూడ కార్పొరేషన్ మాజీ ఎంపీటీసీ సభ్యులు వేముల కేశవనాదం గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా జిల్లా అధ్యక్షులుగా నియమక పత్రం అందుకున్నారు. ఈ మేరకు పలువురు రాష్ట్ర, జిల్లా బీసీ సంఘం నాయకులు, సోదర సోదరీమణులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, తెలంగాణ రాష్ట్ర బిసి మహిళా అధ్యక్షురాలు మని మంజరి గారు, బైరి రవికృష్ణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కుల్కచర్ల శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తాటికొండ విక్రమ్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు, కనకాల శ్యామ్ జాతీయ బిసి యువజన సంఘం అధ్యక్షులు, గూడూరు భాస్కర్ తెలంగాణ యువ జన సంఘం అధ్యక్షులు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహేష్ యాదవ్,గ్రేటర్ హైదరాబాద్ బిసి అధ్యక్షురాలు సిద్ధాంతం శ్యామల గారు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకురాలు ఎరుకల శారద గౌడ్, మనిచర్ల లావణ్య తదితరులు హాజరయ్యారు .

# ప్రగతి కొరకే పరిశోధనలు : డాక్టర్ అశోక్ పరికిపండ్ల



జనగామ, జులై 27: (రోమింగ్ న్యూస్) : మనం చేసే పరిశోధనలు మానవుడి ప్రగతి కొరకు ఉపయోగపడాలని, అప్పుడే నిజమైన సమాజాభివృద్ధి జరుగుతుందని డాక్టర్ అశోక్ అన్నారు. ' మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా' గా రామేశ్వరం నుంచి రాచబాట లో రాష్ట్రపతి గా ఎదిగిన మహనీయుడు డాక్టర్ అబ్దుల్ కలాం అని, మనం చేసే పరిశోధనల ఫలితాలు సగటు మానవుడి ప్రగతికి ఉపయోగపడాలని ఆకాంక్షించిన గొప్ప మేధావి అని ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ మరియు రామలింగారెడ్డి అన్నారు. ఆదివారం కాజీపేట లోని బాలవికాస ట్రైనింగ్ సెంటర్లో మాజీ రాష్ట్రపతి మిస్సైల్ మెన్ ఆఫ్ ఇండియా, భారతరత్నఅబ్దుల్ కలాం 10వ వర్ధంతిని పురస్కరించుకొని లీడ్ ఫౌండేషన్ గ్లోబల్ ఆధ్వర్యంలో ఆరోగ్య మిత్ర మరియు లిబర్టీ ఫౌండేషన్ ల సహకారంతో "నివాసయోగ్యమైన భూగోళ పరిరక్షణ". అనే అంశంపై డాక్టర్ అశోక్ అధ్యక్షతన జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో వివిధ రంగాల మేధావులు పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వక్తలు బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ అన్వేష్,వందేమాతరం ఫౌండేషన్ రవీందర్ రావు, జన విజ్ఞాన వేదిక లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ విక లాంగుల కోసం రూపొందించిన కాలిపర్స్ ,తక్కువ ఖర్చుతో తయారుచేసిన గుండెకు వేసే స్టంట్లు వారి పరిశోధనలు సగటు మానవుని కి ఉపయోగపడేలా ఉన్నాయన్నారు. ఈరోజు రాకెట్ ప్రయోగాల లో భారతదేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెట్టిన ఘనత కలాం గారిదేనని తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా లోని విభజిత ఆరు జిల్లాలలో వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు, ప్రశంస పత్రాలు అతిధుల చేతుల మీదుగా అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన సామాజిక సేవకులు 18 మందికి "వింగ్స్ ఆఫ్ ఫైర్బి 2025" అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాసరచన పోటీల ఉమ్మడి జిల్లాల కన్వీనర్లు వెనుగంటి శుభ డాక్టర్, ఆడెపు రాజేంద్రప్రసాద్, డాక్టర్ పిట్ట సత్యం, కుసుమ కృష్ణమోహన్, మమత, వారణాసి మోహన్, ముంజాల బిక్షపతి లతోపాటు వివిధ రంగాల ప్రతినిధులు విశ్రాంత అటవీ జిల్లా అధికారి కాజీపేట పురుషోత్తం, ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ చిలుక మారి గోపీనాథ్, డాక్టర్ మాలోతు రవీంద్ర నాయక్ చౌకీదారు, డాక్టర్ తాళ్ల సమ్మయ్య, డాక్టర్ దర్శిని,అన్నం ఫౌండేషన్ శ్రీనివాస్, సైకాలజిస్ట్ నోములవెంకట్, %చీఖీఎజ% ఫౌండేషన్ జాటోతు జయకృష్ణ, అవయవదాతల సంఘం శ్రవణ్ కుమార్, రోటరీ క్లబ్ శ్రీనివాసరావు, బీసీ స్టడీ సర్కిల్ విశ్రాంత ఆచార్యులు విజయకుమార్ లతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాల విద్యార్థిని విద్యార్థులు ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనగా ఈ కార్యక్రమంలో కుమారి నల్లా కౌశిక చేసిన కూచిపూడి నృత్యం మరియు మిమిక్రీ శ్రీనివాసు చేసిన ప్రదర్శన ఆకట్టుకున్నాయి.

# కొడుకును బస్టాండ్లో వదిలేసి.. ఇన్స్టాగ్రామ్ ప్రియుడితో జంప్

**తల్లి కోసం గుక్కపట్టి ఏడ్చిన బాలుడు**


**ప్రయాణికుల సమాచారంతో రంగంలోకి పోలీసులు**

**మహిళ, ఆమె ప్రియుడు, భర్తకు కౌన్సెలింగ్**

**నల్లగొండ జిల్లా కేంద్రంలో అమానవీయ ఘటన**



**నల్లగొండ :** లవర్ మోజులో పడిన ఓ మహిళ తన కొడుకును బస్టాండ్లో వదిలేసి ప్రియుడితో జంప్ అయింది. తల్లి కోసం బాలుడు గుక్కపట్టి ఏడవడంతో ప్రయాణికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందిం చారు. ఈ అమానవీయ ఘటన నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరి గింది. నల్లగొండ టూ టౌన్ ఎస్ఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రం లోని పాత బస్తీకి చెందిన ఒక యువకు డితో.. హైదరాబాద్కు చెందిన నవీన అనే మహిళకు ఇన్స్టాగ్రామ్లో పరిచయం ఏర్పడింది. ఆమెకు పెళ్లి అయ్యి.. 15 నెలల బాబు ధనుశ్ ఉన్నాడు. ఈ క్రమంలోనే ఇన్స్టాగ్రామ్ ప్రేమికుడి కోసం సదరు మహిళ నల్లగొండ ఆర్టీసీ బస్టాండ్కు బాబు తో చేరుకుంది. కొడుకును బస్టాండ్లోనే వదిలేసి ప్రియుడితో బైక్ మీద వెళ్లిపో యింది. దీంతో బాలుడు తల్లి కోసం ఏడ వడం చూసిన ప్రయాణికులు, డిపో సి బ్బంది.. పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు బస్టాండ్లో లోని సీసీ పుటేజీలను పరిశీలించగా.. వీడియోలో బైక్ మీద వెళుతున్న ఓ మహిళను చూసి,, ఆ బాలుడు 'మమ్మీ' అంటూ గుర్తించాడు. ఆ బైక్ నంబర్ ప్లేట్ ఆధారంగా.. విచారణ చేప ట్టిన పోలీసులకు.. బైకు యజమాని నుంచి అత ని స్నేహితుడు బైక్ తీసుకెళ్లినట్లు తేలింది. వివరాలు సేకరించగా ఇన్స్టాగ్రామ్లో పరి చయమైన యువకుడి కోసం భర్త, పిలాడిని వదిలేసి మహిళ వెళ్లేందుకు యత్నించినట్లు. తేల్చారు. సదరు మహిళను, ఆమె ఇన్స్టా గ్రామ్ ప్రియుడు, ఆమె భరను పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చి కౌన్సెలింగ్ ఇచ్చారు. బాలుడిని తండ్రికి అప్పగించారు.



# నిశ్శబ్ద కిల్లర్ వైరల్ హెపటైటిస్

**జూలై 28న "ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం" సందర్భంగా రోమింగ్ న్యూస్ చీఫ్ ఎడిటర్ అందిస్తున్న ప్రత్యేక వ్యాసం**

2022 నాటికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 304 మిలియన్ల మంది దీర్ఘకాలిక హెపటైటిస్ B లేదా హెపటైటిస్ C తో జీవిస్తున్నారు. ఏటా 2.2 మిలియన్లకు పైగా కొత్త కేసులు నమోదవుతున్నాయి, సగటున ప్రతిరోజూ 6,000 కొత్త కేసులు వస్తున్నాయి. దురదృష్టవశాత్తు, ఏటా 1.3 మిలియన్ల మరణాలు – అంటే రోజుకు సుమారు 3,500 మరణాలు – హెపటైటిస్ సంబంధిత వ్యాధుల వల్లే సంభవిస్తున్నాయి. భారతదేశంలో సుమారు 40 మిలియన్ల మంది భారతీయులు దీర్ఘకాలిక హెపటైటిస్ Bతో, సుమారు 12 మిలియన్ల మంది దీర్ఘకాలిక హెపటైటిస్ Cతో జీవిస్తున్నారు. బీహార్, పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో అత్యధిక హెపటైటిస్ కేసులు నమోదవుతున్నాయి. నివారించకపోతే, హెపటైటిస్ B మరియు C త్వరలో HIV, TB లేదా మలేరియా కంటే ఎక్కువ ప్రాణాలను బలిగొనే అవకాశం ఉంది.

**వైరల్ హెపటైటిస్ రకాలు**

వైరల్ హెపటైటిస్ కాలేయానికి వాపును కలిగిస్తుంది, ఇది తీవ్రమైన అనారోగ్యానికి దారితీస్తుంది. హెపటైటిస్ ఐదు రూపాల్లో ఉంటుంది, అవి హెపటైటిస్ A, B, C, D మరియు E. హెపటైటిస్ A మరియు E ఎక్కువగా కలుషితమైన ఆహారం లేదా నీటి ద్వారా వ్యాపించే తాత్కాలిక వ్యాధులు, ఇవి కొన్ని వారాల తర్వాత వాటంతట అవే నయమవుతాయి. హెపటైటిస్ B మరియు C మరింత ప్రమాదకరమైనవి, ఇవి శరీరంలోని అత్యంత ముఖ్యమైన అవయవమైన కాలేయాన్ని దెబ్బతీస్తాయి మరియు సంవత్సరాల తరబడి ఎటువంటి లక్షణాలను చూపకుండా శరీరంలో నిద్రాణంగా ఉంటాయి. ఈ వైరల్ హెపటైటిస్ అంటువ్యాధులు రక్తం ద్వారా సంక్రమించే వైరస్‌లు, ఇవి స్టెరిలైజ్ చేయని సూదులు, ఇంజెక్షన్ పరికరాలను పంచుకోవడం, అసురక్షిత సెక్స్ లేదా తల్లి నుండి బిడ్డకు పుట్టుకతో సంక్రమించవచ్చు. చికిత్స చేయకపోతే, ఈ వైరస్‌లు దీర్ఘకాలిక కాలేయ వ్యాధులు, కాలేయ సిర్రోసిస్ లేదా కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తాయి. హెపటైటిస్ D ఒక విచిత్రమైన రకం, ఇది హెపటైటిస్ B ఉన్నవారికి మాత్రమే సోకుతుంది. కాబట్టి హెపటైటిస్ Bని నివారించడం ద్వారా, మనం హెపటైటిస్ Dని కూడా నివారించవచ్చు.



రచయిత : గొట్టిపర్తి భాస్కర్
చీఫ్ ఎడిటర్, రోమింగ్ న్యూస్

**వైరల్ హెపటైటిస్ వ్యాప్తి**

హెపటైటిస్ B టీకా 2007 నుండి భారతదేశంలో యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్‌లో భాగమైనప్పటికీ, టీకా కవరేజ్ మరియు అవగాహన – ముఖ్యంగా బాల్యం దాటిన తర్వాత – సరిపోవడం లేదు. వైరల్ హెపటైటిస్ నిశ్శబ్దమైనా ప్రాణాంతకమైన ఆరోగ్య ముప్పు. ఈ వైరల్ అంటువ్యాధులు, ముఖ్యంగా హెపటైటిస్ B (HBV) మరియు హెపటైటిస్ C (HCV), తరచుగా గుర్తించబడకుండానే ముందుకు సాగుతాయి, నిరంతర కాలేయ నష్టాన్ని కలిగిస్తాయి, ఇది సిర్రోసిస్ మరియు కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తుంది.

**ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం-2025 థీమ్**

హెపటైటిస్ వైరల్ అంటువ్యాధులపై అవగాహన కల్పించడానికి, ప్రతి సంవత్సరం జూలై 28న "ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం" జరుపుకుంటారు. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం–2025 థీమ్ "హెపటైటిస్: లెట్స్ బ్రేక్ ఇట్ డౌన్", హెపటైటిస్ నిర్మూలన మరియు కాలేయ క్యాన్సర్ నివారణకు అడ్డుపడే సామాజిక, ఆర్థిక మరియు వ్యవస్థాగత అడ్డంకులను తొలగించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడం.

**వైరల్ హెపటైటిస్ లక్షణాలు మరియు నివారణ చర్యలు**

సమయానుకూల పరీక్షలు, ముందస్తు నిర్ధారణ, నివారణ ఆరోగ్య సంరక్షణ మరియు సాధారణ ఆరోగ్య తనిఖీలు తీవ్రమైన హెపటైటిస్ వ్యాధుల భారాన్ని తగ్గించే జాగ్రత్తలు. వివిధ వైరల్ హెపటైటిస్ యొక్క సాధారణ లక్షణాలు జ్వరం, కడుపు నొప్పి, కీళ్ల నొప్పులు, ముదురు మూత్రం, గర్భధారణలో తీవ్రత, పసుపు చర్మం, ఆకలి లేకపోవడం, కామెర్లు, పాలిపోయిన మలం, అలసట మరియు వికారం. నివారణ చర్యలు మంచి పరిశుభ్రత మరియు పారిశుధ్యం, సకాలంలో టీకా, సురక్షితమైన సెక్స్, డిస్పోజబుల్ సూదులు వాడటం, సరైన చికిత్స, పోషకమైన ఆహారం తీసుకోవడం మరియు సురక్షితమైన తాగునీరు.

ఈ ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా, అవగాహన కార్యక్రమాలు, సోషల్ ఎడియా షేరింగ్, ముందస్తు గుర్తింపు, సరైన చికిత్స తీసుకోవడం, హెపటైటిస్ నివారణ/చికిత్స/పరిశోధన కోసం పనిచేస్తున్న సంస్థలకు మద్దతు ఇవ్వడం మరియు స్థానిక ఆరోగ్య మేళాలు నిర్వహించండి. వైరల్ హెపటైటిస్ అంటువ్యాధులు లేని ప్రపంచాన్ని సృష్టించడానికి అన్ని నిర్దేశిత ప్రోటోకాల్‌లను పాటించాలని ప్రతిజ్ఞ చేద్దాం.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
28 జూలై
2025





# వర్షాల వేళ అప్రమత్తంగా ఉండండి




**ముంపు ప్రాంతాల్లో తాత్కాలిక శిబిరాలను రెడీ చేయండి**

**గతేడాది పరిస్థితులు పునరావృతం కావొద్దు**

**రైతులకు ఎరువుల ఇబ్బందులు లేకుండా చూడండి**

**సమీక్ష సమావేశంలో మంత్రుల కీలక ఆదేశాలు**

**కొత్తగూడెం:** ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులు కలెక్టర్లకు సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యారోగ్యశాఖ అధికారులు ప్రజలకు కావాల్సిన అన్నిరకాల సదుపాయాలు కల్పించాలని, సిబ్బందిని సమకూర్చుకోవాలని కోరారు. ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై ఆదివారం పాల్వంచలో సమీక్ష సమావేశం నిర్వహించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెనూరు గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఇన్చార్జి మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతి రులుగా హాజరయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రధానంగా మహిళల సంక్షేమంపై దృష్టి సారించిందన్నారు. మహిళలను లక్షాధికారులుగా చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు. భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లాల్లో వరదల పట్ల అప్రమ త్తంగా ఉండాలని కలెక్టర్లకు సూచన చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్య ఆరోగ్యశాఖ అధికా రులు ప్రజలకు అన్ని రకాల సదు-పాయాలు కల్పిం చాలని, సిబ్బందిని సమకూర్చుకోవాలని సూచించారు.

**ఎరువుల కొరత రాకుండా చూడండి.**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... గతేడాది మాదిరిగా ముంపు పరిస్థితులు తలెతకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో తాత్కాలిక నివాస శిబిరాలను సిద్ధం చేయాలని సూచించారు. వర ప్రభావిత ప్రాంతాల్లో రహదా రులు, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔషధాలు, వైద్యసిబ్బంది. సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఇసుక సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా వ్యవసాయశాఖ అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ప్రజల జీవితాల్లో సంక్షేమ పథకాల ప్రభావం స్పష్టంగా కనిపించేలా చూడాలని, అభివృద్ధి అనేది కేవలం కాగితాల మీద కాకుండా కంటికి కనిపించేలా ఉండాలన్నారు. ప్రతి కుటుంబం భద్రతగా, ముందుకు సాగేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు.

**పాత హాస్టల్ భవనాలను కూల్చివేయండి**

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు మాట్లాడుతూ.. ఇది పేదవాడి ప్రభుత్వమని సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నా మన్నారు. ఉమ్మడి జిల్లాలోని వసతి గృహాలు, పాఠశాలల భవనాలను తనిఖీచే యాలని, భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా పాతబడిన పాఠశాలలు, వసతిగృహ భవనాలను గుర్తించి వారం రోజుల్లోగా వాటిని కూల్చివేయాలని అధికారులను ఆదేశించారు. యూరియా సరఫరా చేసే పాయింట్లను పెంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఒకటి శ్రీహరి మాట్లాడుతూ... చేపల పెంపకంపై అధికారులు దృష్టి సారిం చాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కూళ్లను పూర్తిచేయాలన్నారు. సమావేశంలో ఎంపీలు పోరిక బలరాంనాయక్, రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్, ఆయా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు పాల్గొన్నారు.

# సంతాన సాఫల్యం ముసుగులో శిశు విక్రయం!

**సరగసీ పద్ధతిలో సంతానమంటూ పిల్లల్లేని జంటల నుంచి 35లక్షలు వసూలు**

**వేరే పిల్లాణ్ని కొని.. వీరికి అమ్మిన వైనం**

**బిడ్డను అమ్ముకున్న జంటకు 80-90వేలే!**

**సృష్టి ఫర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలి నిర్వాకాలను వెల్లడించిన డీసీపీ రష్మి**

**నమ్రత, ఆమె కొడుకు సహా 8మంది అరెస్టు**

**'సృష్టి ఫర్టిలిటీ'పై తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే 10కి పైగా కేసులు**



**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 'యూనివర్సల్ సృష్టి ఫర్టిలిటీ సెంటర్' కేసులో విస్తుపోయే విషయం వెలుగులోకి వచ్చింది! సరగసీ (అద్దె గర్భం) లేదు.. దాతల నుంచి వీర్యం సేకరించీ కాదు.. ఆ సెంటర్ నిర్వాహకులు శిశువిక్రయాలకు పాల్పడుతున్నారని పోలీసు దర్యాప్తులో వెల్లడైంది. పిల్లల్లేని దంపతులకు సరగసీ విధానంలో సంతాన భాగ్యం కల్పిస్తానంటూ నమ్మబలికిన 'సృష్టి' నిర్వాహకురాలు నమ్రత (64).. వారి నుంచి వీర్యం, అండం సేకరించి హడావుడి చేసి, చివరకు వేరెవరికో పుట్టిన బిడ్డను కొని, వారికి అమ్మినట్టు తేలింది. మోసపోయిన ఆ దంపతుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నమ్రత, ఆమె అక్రమాలకు సహకరిస్తున్న ఆమె కుమారుడు సహా ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్‌లోని నార్త్‌జోన్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ రష్మిక పెరుమాళ్.. విలేకరులకు ఈ కేసు వివరాలను వెల్లడించారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. వేరే రాష్ట్రానికి చెందిన దంపతులు కొన్నాళ్లుగా సికింద్రాబాద్‌లో నివాసం ఉంటున్నారు. పెళ్లై ఏళ్లు గడు-స్తున్నా పిల్లలు పుట్టకపోవడంతో.. గత ఏడాది ఆగస్టులో ఆన్‌లైన్‌లో చూసి వారిద్దరూ సికింద్రాబాద్‌లో ఉన్న యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌కు వెళ్లి అక్కడ డాక్టర్ నమ్రతను కలిశారు. వారికి రూ.66 వేల విలువైన పరీక్షలు చేయించిన ఆమె.. ఐవీఎఫ్ ద్వారా పిల్లలు పుట్టరని, సరగసీ (అంటే వీరిద్దరి వీర్యం, అండం కలయికతో ఏర్పడిన పిండాన్ని వేరే మహిళ గర్భంలో ఉంచి.. ప్రసవానంతరం పుట్టిన బిడ్డను వీరికి అప్పగించే ప్రక్రియ) ద్వారా అయితే సంతాన భాగ్యం కలుగుతుందని వారిని నమ్మించింది.

అయితే అందుకు రూ.30లక్షలు అవుతుందని వారికి తెలిపింది. అందుకు అంగీకరించిన ఈ దంపతులు.. పుట్టిన బిడ్డకు డీఎన్ఏ పరీక్ష చేసి, తమ బిడ్డేనని నిరూపించి తమకు అప్పగించాలని షరతు పెట్టారు. దానికి ఆమె సరేనని రూ.15 లక్షలు అడ్వాన్స్‌గా తీసుకుంది. ఒప్పందం మేరకు ఈ దంపతులు నిరుడు సెప్టెంబరులో విశాఖపట్నానికి వెళ్లి, అక్కడున్న సృష్టి ఫెర్టిలిటీ బ్రాంచ్‌లో వీర్యం, అండం ఇచ్చివచ్చారు. ఆ తర్వాత కొద్ది రోజులకు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌వారు ఆ దంపతులకు ఫోన్ చేసి.. "అద్దెగర్భానికి ఒక మహిళ ఒప్పుకొంది. పిండాన్ని ఆమె గర్భంలో ప్రవేశపెట్టడం కూడా పూర్తయింది" అని చెప్పారు. దశలవారీగా వారివద్ద ముందు మాట్లాడుకున్న డబ్బు వసూలు చేశారు. ఈ ఏడాది జూన్‌లో ఫోన్ చేసి.. 'సిజేరియన్ ద్వారా ప్రసవం అయింది. మీరొచ్చి మీ బిడ్డను తీసుకోండి' అని చెప్పారు. వీరు విశాఖకు వెళ్లగా.. ఆపరేషన్ ఖర్చుల పేరుతో మరికొంత డబ్బు వారి వద్ద వసూలు చేసి ఒక బాబును అప్పగించారు. ఈ ప్రక్రియ పూర్తయ్యేలోపు వారి నుంచి దాదాపు రూ.35 లక్షలు వసూలు చేశారు. ఇంతా చేస్తే.. ఆ బాబు పోలికలు తమతో సరిపోలకపోవడంతో ఆ దంపతులకుఅనుమానం వచ్చి డీఎన్ఏ పరీక్ష చేయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆమె పట్టించుకోకపోవడంతో వారే ఢిల్లీలో డీఎన్ఏ పరీక్ష చేయించుకున్నారు. శిశువు వారి బిడ్డ కాదని అక్కడ తేలిపోయింది. దీనిపై వారు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌కు ఎన్నిసార్లు ఫోన్‌చేసినా సమాధానం ఇవ్వకపోగా..చట్టపరంగా చర్యలు తీసుకుంటామంటూ నమ్రత కుమారుడు జయంత్‌కృష్ణ బెదిరించాడు. దీంతో ఆ దంపతులు పోలీసులను ఆశ్రయించారు.

**అసలు విషయం వెలుగులోకి..**

మోసపోయిన దంపతుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా.. ఆ శిశువు అసోంకు చెందిన ఒక జంట బిడ్డ అని తేలింది. హైదరాబాద్‌లో ఉంటున్న ఆ జంటను విమానంలో విశాఖకు తరలించి అక్కడే ఉంచి, పిల్లాడు పుట్టగానే వారికి రూ.80-90 వేలు చేతిలో పెట్టి, ఆ శిశువునే సికింద్రాబాద్ దంపతులకు అమ్మేసినట్టు వెల్లడైంది. డాక్టర్ నమ్రతకు తమ బిడ్డను విక్రయించిన ఆ జంటను కూడా త్వరలోనే పట్టుకుంటామని డీసీపీ తెలిపారు. ఇలా గర్భం దాల్చి, తమ కడుపులో ఉన్న బిడ్డలను పెంచడానికి ఇష్టపడని మహిళలను, పుట్టిన బిడ్డలను అమ్మేయడానికి సిద్ధంగా ఉండేవారిని గుర్తించి.. వారి దగ్గరి నుంచి పిల్లలను కొనుగోలు చేసి.. ఆ శిశువులను... సంతాన సాఫల్యం కోసం వచ్చే దంపతులకు అమ్ముతున్న విషయం దర్యాప్తులో తమ దృష్టికి వచ్చిందని.. ఈ కేసులో బాధితులు అలాంటి ఒక జంట అని ఆమె వివరించారు. ఇలాంటి కేసులు ఇంకా ఎన్ని ఉన్నాయో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. సికింద్రాబాద్‌లోని సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌తోపాటు.. విశాఖలో ఉన్న వారి బ్రాంచ్‌పైన కూడా రెయిడ్ చేసి, ఈ కేసుకు సంబంధించిన పత్రాలు కూడా అక్కడ స్వాధీనం చేసుకున్నట్టు ఆమె తెలిపారు. ఈ కేసులో నమ్రత, ఆమె కుమారుడు జయంత్‌కృష్ణ సహా ఎనిమిది మందిని అరెస్ట్ చేసినట్టు వివరించారు. డాక్టర్ నమ్రత బారిన పడి మోసపోయినవారు వచ్చి నిలదీస్తే.. "చట్టపరమైన చర్యలు తీసుకుంటామం"టూ జయంత్‌కృష్ణ బెదిరించేవాడని.. డీసీపీ తెలిపారు.

అంతేకాదు.. ఈ ఫెర్టిలిటీ సెంటర్‌కు సంబంధించిన ఆర్థిక వ్యవహారాలన్నీ అతడే చూసుకుంటున్నట్టు చెప్పారు. మూడో నిందితురాలు కల్యాణిని.. విశాఖ క్లినిక్‌లో అరెస్ట్ చేసినట్టు చెప్పారు. వీరితోపాటు.. ఈ కేసుతో సంబంధం ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ చెన్నారావు, గాంధీ ఆస్పత్రిలో పనిచేస్తున్న అనస్తీషియా డాక్టర్ సదానందం, అసోంకు చెందిన ధనశ్రీ సంతోషి, మహ్మద్ ఆలీ ఆదిక్, నస్రీన్ బేగంను పోలీసులు అరెస్టు చేశారు. నిందితులను జడ్జి ఎదుట ప్రవేశపెట్టగా 14 రోజుల రిమాండ్ విధించారు. మరో ఇద్దరు నిందితులు, చిన్నారిని విక్రయించిన ఇద్దరు దంపతులు పరారీలో ఉన్నారని డీసీపీ తెలిపారు. డాక్టర్ నమ్రత రిజిస్ట్రేషన్ రద్దయినా.. ఆమె రెండు తెలుగురాష్ట్రాల్లో సంతాన సాఫల్య కేంద్రాలను నడుపుతున్నారని, అన్ని అనుమతులూ ఉన్న క్లినిక్‌లలో, నిపుణులు మాత్రమే నిర్వహించాల్సిన సంతాన సాఫల్య ప్రక్రియలనూ వీరు అక్రమంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌పై రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే 10కి పైగా కేసులు నమోదయ్యాయని.. ఆ కేసులపైనా దర్యాప్తు కొనసాగిస్తామని ఆమె వెల్లడించారు. కాగా..గతంలోనే సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ను లైసెన్సును రద్దు చేశామని, అయినా అక్రమంగా నిర్వహిస్తున్నారని డీహెచ్ఎంహెచ్ వెంకట్ తెలిపారు. ప్రస్తుతం బాబును అమీర్‌పేట్‌లోని శిశువిహార్‌కు తరలించామని పేర్కొన్నారు.



# గురుకులంలో ఫుడ్ పాయిజన్

**110 మంది విద్యార్థినులకు అస్వస్థత**

**నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలో ఘటన**

**ఆస్పత్రిలో బాధితులకు మంత్రి జూపల్లి, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రుల పరామర్శ**

**నాగర్ కర్నూల్ :** నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉయ్యాల వాడలో గల మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల గర్ల్స్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయింది. దీంతో 110 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. శనివారం సాయంత్రం పూట సరిగా ఉడకని సరిగా ఉడకని క్యాబేజీ పకోడీతో పాటు రాత్రి కాలం చెల్లిన పెరుగుతో చేసిన కర్డ్ రైస్ తిన్న విద్యార్థినులంతా అస్వస్థతకు గురయ్యారు. దీంతో వారిని నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. వారిని ఆదివారం మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్రీరెడ్డి, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రీరావు, నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పరామర్శించారు.

**విద్యార్థుల భవిష్యత్తు మా బాధ్యత : మంత్రి జూపల్లి**

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. విద్యార్థినుల తల్లి దండ్రులతో మాట్లాడి పిల్లల ఆరోగ్యంపై ప్రభుత్వం పూర్తి శ్రద్ధ వహిస్తుందని భరోసా ఇచ్చారు. ఘటనపై పూర్తి సాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి జూపల్లి ఉయ్యాలవాడలో ఉన్న మహాత్మా జ్యోతివా గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాల వంటగది, పరి సరాలను వంట సామాగ్రిని, ఆహార పదార్థాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి గురుకుల విద్యార్థినులతో మాట్లాడుతూ.. మీ ఆరోగ్యం, విద్య రెండు ప్రభుత్వానికి ఎంతో ప్రాధాన్యమైనవని చెప్పారు. భవిష్య త్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, బాధ్యులపై చర్యలు తీసు కోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# గురుకులాల్లో ఘటనలను సుమోటోగా స్వీకరించాలి

**సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు**



గురుకులాల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలను సుమోటోగా స్వీకరించి, విచారించా లని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్రావు విజ్ఞప్తి చేశారు. ఉయ్యాలవాడ బీసీ గురుకులంలో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థినులు ఆస్పత్రి పాలైతే సీఎంకు కనీసం చీమకుట్టినట్లయినా లేదా? అని నిలదీశారు. సీఎం సొంత జిల్లా మహబూబ్నగర్లో ఆయనే విద్యాశాఖ మంత్రిగా ఉండి ఇలాంటి ఘటనలు జరగడం సిగ్గుచేటని విమర్శించారు. అందాల పోటీల్లో రూ. లక్షకు ప్లేటు భోజనం.. గురుకులాల్లో మాత్రం కలుషిత ఆహారం పెడతారా? అని నిలదీశారు. కేసీఆర్ ఆనవాళ్లను మార్చడం అంటే గురుకులాల పిల్లలను పొట్టన పెట్టుకోవడమా? అని ప్రశ్నిం చారు. రేవంత్రెడ్డి నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశా లల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయాలు ఉంటే ఎన్నికల ప్పుడు చూసుకుందామని హితవు పలి కారు. సీఎం స్పందించకుంటే బీఆర్ఎస్ మళ్లీ గురుకు లాల బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# బీజేపీలో చేరే ప్రసక్తే లేదు

**అన్ని విషయాలు ఆలోచించే రాజీనామా చేశా**

**పార్టీ అధ్యక్షుడు రాంచందర్రావు రైటర్**

**'కమలం' గెలుపు కోసం ఫైటర్ అవసరం : గోషామహల్‌ఎమ్మెల్యే రాజాసింగ్**

తాను బీజేపీలో చేరుతున్నట్లు వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని, అన్ని విషయాలు ఆలోచించే పార్టీకి రాజీనామా చేసినట్లు గోషామహల్‌ఎమ్మెల్యే రాజాసింగ్స్పష్టం చేశారు. కేంద్రమంత్రి అమిత్షా ఫోన్చేశారన్న ప్రచారం అవాస్తవమని, తాను ఆయన ఫోన్చేసే అంతటి వ్యక్తిని కాదన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రస్తుత బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు రైటర్ మాత్రమేనని, పైటర్కాదన్నారు. వ్యక్తిగతంగా మంచి వ్యక్తి అన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారం చేపట్టాలంటే పార్టీకి ఫైటర్కచ్చితంగా అవసరం ఉందన్నారు. ఇప్పటివరకు తెలంగాణ బీజేపీలో జరుగుతున్న సమస్యలను కేంద్రానికి చెప్పేవ రకు ఎవరిని వదిలే ప్రసక్తే లేదని, ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు తీవ్ర తీవ్ర అన్యాయం అన్యా జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి ఎవరితో నష్టం జరుగుతుందో అధికారంలోకి రాకుండా కుట్రలు చేస్తున్నారో వాటి వివరాలు బీజేపీ పెద్దలకు తప్పకుండా వివరిస్తానని అన్నారు. తనపై కొందరు కావాలనే కుట్రలు చేస్తూ రాజాసింగ్ మళ్లీ పార్టీలోకి వస్తున్నారని సోషల్మీడియాలో ప్రచారం చేస్తూ తన ప్రతిష్ఠను దిగజార్చేందుకు యత్నిస్తున్నారని పేర్కొన్నారు. పార్టీలో జరుగు తున్న విషయాలను ఐటీ, ఇంటిలిజెన్స్ వర్గాల నుంచి కేంద్రం తెప్పించుకుంటున్నదని పేర్కొన్నారు. పార్టీ నాశనం చేస్తున్నవారి అరాచకాలు, బాగోతాన్ని కేంద్ర పథలకు వివరించే వరకు ఆ పార్టీలో అడుగుపెట్టబోనని చెప్పారు

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
28 జూలై
2025






# హరిద్వార్ ఆలయంలో తొక్కిసలాట..

## ఆరుగురు భక్తులు మృతి.. 25 మందికి పైగా గాయాలు

హరిద్వార్, జులై 27 : ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మానసాదేవి ఆలయంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఆదివారం ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 8మంది భక్తులు మరణించగా, 25 మందికి పైగా గాయపడ్డారు. పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో మెట్ల మార్గంలో గందరగోళం ఏర్పడి తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ సందర్భంగా అక్కడ విద్యుత్తు షాక్‌కు కొందరు గాయపడినట్టు భక్తులు తెలిపారు. ఆలయానికి సమీపంలోని ఒక విద్యుత్తు స్తంభం నుంచి కరెంట్ ప్రసారం అయ్యిందని, దానికి తగిలి కొందరు విద్యుదాఘాతానికి గురయ్యారని, దీంతో భయాందోళనతో భక్తులు పెద్దపెట్టున అరవడంతో గందరగోళం ఏర్పడి తొక్కిసలాటకు దారి తీసిందని చెప్పారు.

అయితే దీనిని పోలీసులు తోసిపుచ్చారు. పోలీసులు, ఇతర శాఖల అధికారులు ఘటనా స్థలికి చేరుకుని రక్షణ, సహాయ కార్యక్రమాలు చేపట్టారు. విద్యుత్తు షాక్‌కు గల కారణాలను అన్వేషిస్తున్నారు. శ్రావణ మాసం ఆదివారం కావడంతో పెద్దయెత్తున భక్తులు వచ్చారు. దానికి తోడు లక్షల మంది కన్వర్ యాత్రికులు హరిద్వార్‌కు చేరుకోవడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి.

# నేడు లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చ

## కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జైశంకర్లు మాట్లాడే చాన్స్

## విప్లలుజారీ చేసిన అధికార, ప్రతిపక్షాలు

**న్యూఢిల్లీ :** పార్లమెంటులో నేడు, రేపు ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరగనుంది. లోక్సభలో నేడు 16 గంటలపాటు ఈ అంశంపై చర్చిం చడానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన సంగతి తెలిసిందే. కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్. ఎస్ జైశంకర్లు చర్చ మొదలుపెట్టే అవకాశం ఉన్నది. రాజ్యసభలో రేపు ఇదే అంశంపై చర్చించనున్నారు. దేశ భద్రత, సన్నద్ధత అంశాలపై మాట్లాడటానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ చర్చలో పాల్గొనే అవకాశమున్నది. పహెల్గాం ఉగ్ర దాడి, ఆపరేషన్ సిందూర్, భారత సైన్యానికి వాటిల్లిన నష్టం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తరుచూ సీజ్ ఫైర్ తానే చేశానని, ట్రేడ్ డీల్ కోసం ఉభయ దేశాలు రాజీకి వచ్చాయ న్న వ్యాఖ్యలపైనా ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశమున్నది. ఈ చర్చ నేపథ్యంలో అధికార, ప్రతిపక్షాలు తమ పార్టీ ఎంపీలకు విప్ జారీ చేశాయి, ప్రతిపక్షాల తరపున లోక్సభలో రాహుల్ గాంధీ రాజ్యస భలో ఖర్గేగళమెత్తనున్నారు.

# పైరసీకి పాల్పడితే మూడేండ్ల జైలు




**న్యూఢిల్లీ :** చలనచిత్ర పరిశ్రమకు పెనుముప్పుగా మారిన డిజిటల్ పైరసీని అరికట్టేందుకు కేంద్రం చర్యలను ప్రారంభించింది. ప్రస్తుతమున్న చట్టాలను సవరించింది. తద్వారా అక్రమంగా, అనధికారికంగా చిత్రాన్ని రికార్డు చేసినా, ప్రసారం చేసినా జైలు శిక్షతో పాటు ఆ చిత్ర నిర్మాణ వ్యయంలో ఐదు శాతం జరిమానాను విధిస్తారు. చిత్రాల పైరసీకి వ్యతిరేకంగా నిబంధలను కఠినతరం చేయడానికి రెండేండ్ల క్రితం సినిమాటోగ్రఫీ చట్టంలో కేంద్రం మార్పులు తెచ్చింది. ఆ సవరణల ప్రకారం పైరసీకి కనీసం మూడు నెలల జైలు శిక్షతో పాటు 3లక్షల జరిమానా విధిస్తారు. అయితే సవరించిన చట్టం ప్రకారం దీనిని మూడేండ్ల వరకు పొడిగింపు లేదా మొత్తం చిత్ర నిర్మాణ వ్యయంలో ఐదు శాతం జరిమానాగా విధించవచ్చునని కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి మురుగన్ పార్లమెంట్‌కు తెలిపారు. పైరసీ కారణంగా చలనచిత్ర పరిశ్రమకు 2023లో రూ. 22,400 కోట్ల నష్టం వాటిల్లింది.

# కూతురుపై తండ్రి లైంగికదాడి

## రక్తస్రావంతో ఆస్పత్రికి తరలింపు .. వైద్యపరీక్షలతో వెలుగులోకి..

## పోలీసులకు బాలిక తల్లి ఫిర్యాదు.. నారాయణపేట జిల్లాలో దారుణం

**నారాయణపేట :** పదేళ్ల కూతురుపై ఓ కన్నతండ్రే లైంగిక దాడికి ఒడిగట్టాడు. నారాయణపేట జిల్లా మరికల్ పరిధిలో జరిగిన ఈ దారుణ ఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక ఐదో తరగతి చదువుతోంది. ఈనెల 25వ తేదీన ఇంట్లో హెూంవర్క్ చేసు కుంటుండగా అప్పుడే ఇంటికి వచ్చిన తండ్రి ఎవరూ లేనిది చూసి ఒంటరిగా ఉన్న కూతురుపై లైంగికదాడికి పాల్పడ్డాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడి నుంచి పరార్ అయ్యాడు. తల్లి, కుటుంబ సభ్యులు వైద్యం కోసం ఈనెల 265 బాలికను మహబూబ్ నగర్ జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లగా అసలు విషయం వెలుగు చూసింది. పోలీస్ కంట్రోల్ రూమ్కు తెలియజేయడంతో పోలీసులు గ్రామానికి చేరుకుని వివరాలు సేకరించారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# చోళుల కాలం ఒక స్వర్ణయుగం

## వీరి హయాంలోనే తొలిసారి ఎన్నికల నిర్వహణ


## చోళరాజుల స్ఫూర్తితో ముందుకు

## తమిళనాడులో రాజరాజ రాజేంద్రల విగ్రహాలు ఏర్పాటు చేస్తాం

## అన్బే శివం' అని నమ్మితే సమస్త సమస్యలకు పరిష్కారం

## బృహదీశ్వరాలయంలో తమిళ సంప్రదాయ దుస్తుల్లో మోడీ పూజలు

## 140 కోట్ల ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించా: ప్రధాని మోడీ



**తమిళనాడు :** భారత చరిత్రలో చోళుల కాలం ఒక స్వర్ణయుగమని ప్రధాని మోడీ అన్నారు. చోళ రాజులు ప్రజాస్వామ్యా నికి ఆద్యులు అని, వారి కాలంలోనే ఇక్కడ తొట్టతొలి సారిగా ప్రజాస్వామ్య విలువలు పాటిస్తూ ఎన్నికలు నిర్వహించారని వివరించారు. 'కుడవోలై' వ్యవస్థ ఈ ఎన్నికలకు ప్రసిద్ధి అని తెలిపారు. ప్రజాస్వామ్యానికి తొలి అడుగుగా బ్రిటీష్ మాగ్నా కార్టా అని చెబుతుంటా రని, కానీ, దానికి శతాబ్దాల ముందే చోళుల పాలనలో ప్రజాస్వామ్య ప్రక్రియ మొదలైందని వివరించారు. అందుకే భారత్ ప్రజాస్వామ్యానికి మాతృమూర్తి వంటిదని పునరుద్ఘాటించారు. రాజరాజ చోళ, రాజేంద్ర చోళులు భారత అస్తిత్వం అని కొనియాడిన ప్రధాని.. త్వరలోనే వీరిద్దరి భారీ విగ్రహాలను తమిళ నాడులో ఏర్పాటు చేస్తామని మోడీ ప్రకటించారు. ఇవి భారత చరిత్రకు పునాదులుగా నిలుస్తాయని అన్నారు. తమిళనాడులోని చోళుల రాజధాని గంగైకొండ చోళ పురానికి ఆదివారం వెళ్లిన ఆయన.. మొదటి రాజేంద్ర చోళ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆది తిరు 'వతిరాయ్' వేడుకల్లో పాల్గొన్నారు. 'భారత్లో చోళ పాలనాకాలం ఒక స్వర్ణయుగమని చరిత్రకారుల నమ్మకం. ప్రజాస్వామ్య సంప్రదాయాలను చోళులు ముందుకు తీసుకెళ్లారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడేటప్పుడు బ్రిటిష్ మాగ్నా కార్టా గురించి చరిత్ర కారులు చెబుతారు. కానీ దాని కన్నా శతాబ్దాల

ముందే చోళుల కాలంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయి. రాజ్యాలు గెలిస్తే బంగారం, వెండి, పశుసంపదను తీసుకొచ్చే రాజుల కథలు ఎన్నో విని ఉ ంటాం. కానీ రాజేంద్ర చోళుడు మాత్రం గంగాజలం తీసుకొచ్చారు' అని మోడీ గుర్తుచేశారు.

ఇదే సమయంలో శైవ ఆచారాల గొప్పతనాన్ని కొని యాడిన ప్రధాని.. "హింస, అస్థిరత, పర్యావరణం వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రపంచానికి శైవ సిద్ధాంతాలు సమాధానలు చెప్తాయి. 'అన్బే శివం (ప్రేమే శివుడు) అనే ఆలోచనను ప్రపంచం నమ్మితే.. ఎన్నో సమస్యలు వాటికవే తీరిపోతాయి. ప్రస్తుతం భారత్ ఇదే ఆలోచనతో ఒకే ప్రపంచం, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు అంటూ ముందుకెళ్తోంది' అని వెల్లడించారు. అంతరిక్ష రంగంలో భారత విజ యాలను గుర్తుచేస్తూ.. చంద్రయాన్-3లో విక్రమ్ ల్యాండర్ చంద్రునిపై దిగిన ప్రాంతానికి శివశక్తి పాయింట్ అని పేరు పెట్టామని, శైవిజం సంప్రదా యాలు భూమిని కూడా దాటి వెళ్లాయని కొనియా డారు. శ్రీలంక, మాల్దీవులు. దక్షిణాసియా దేశాలతో చోళులు దౌత్య సంబంధాలు ఏర్పాటు చేశారని, తను మాల్దీవులు నుంచి ఇటు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా యాదృచ్ఛికమని అన్నారు. ఇక్కడి నుంచి హెలికాప్టర్లో తిరుచ్చి వెళ్లిన ఆయన.. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ చేరుకున్నారు.

### అది మన దేశ శక్తి..

భారత్ తన రక్షణకు చాలా ప్రాముఖ్యతనిస్తుందని చెప్పిన మోడీ.. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్'ను గుర్తుచేశారు. భారత్పై ఎవరు దాడి చేసినా ఊరుకునేది లేదని, వాళ్లకు అర్థమయ్యే భాషలోనే సమాధానం చెప్తామని 'ఆపరేషన్ సిందూర్'తో ప్రపంచానికి స్పష్టంచేశామన్నారు. దీంతో ఉగ్రవాదులు దాక్కోవడానికి ఎక్కడా చోటు లేదనే సందేశం పంపామన్నారు. దేశంలో ఈ మిషన్తో ఒక కొత్త ఆత్మవిశ్వాసం. మేలుకొలుపు వచ్చాయని, ప్రపం చానికి భారత్ సత్తా తెలిసొచ్చిందని చెప్పారు.

### సంప్రదాయ దుస్తుల్లో చోళ ఆలయానికి

తమిళ సంప్రదాయ వెష్టి, తెల్ల చొక్కా, అంగవస్త్రం ధరించి ఈ వేడుకల్లో ప్రధాని మోడీ పాల్గొన్నారు. బృహదీశ్వరాలయంలో ఆయనకు అర్చకులు స్వాగతం పలికారు. ఈ ఆలయంలో పూజలు చేసే అవకాశం తనకు దక్కడం ఎంతో అదృష్టంగా భావి స్తున్నానని మోడీ చెప్పారు. 'ఈ చారిత్రక ఆలయంలో దేశంలోని 140 కోట్ల మంది భారతీయుల సంక్షేమం, అభివద్ధి కోసం ప్రార్థించా, అందరికీ ఆ శివుని ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నా' అన్నారు. అలాగే ఈ వేడుకలో తన సంగీతంతో అందర్నీ మైమరిపించిన 'ఇసైజ్ఞాని ఇళయరాజాను కూడా మోడీ మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా రాజేంద్ర చోళుడి విజ యాలు గొప్పతనాన్ని గుర్తు చేసుకుంటూ ప్రధాని మోడీ చేతు లమీదుగా ఓ ప్రత్యేక కాయినన్ను అనుస్కరించారు

# స్పేస్ సైన్స్‌పై అందరికీ ఆసక్తి పెరిగింది..

## సరికొత్త ఆవిష్కరణలకు వేదిక ఇదే

## 23న నేషనల్ స్పేస్ డే జరుపుకుందాం

## ఎలా జరుపుకుందామో సలహాలివ్వాలన్న ప్రధాని..

## మన్ కీ బాత్ 124వ ఎపిసోడ్ ప్రసారం

## అంతరిక్ష రంగంపై ప్రత్యేకంగా ప్రస్తావన..

## ఐఎస్ఎస్‌కు వెళ్లి శుభాన్షు తిరిగి రావడం గర్వకారణం

**న్యూఢిల్లీ :** ఇటీవల కాలంలో భారత్లో అనేక విశేషాలు జరిగాయని.. అవన్నీ ప్రతి ఇండియన్కు గర్వకారణమని ప్రధాని మోదీ అన్నారు. భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా ఐఎస్ఎస్‌ఎక్కు వెళ్లి.. భూమిపైకి చేరుకోగానే దేశ ప్రజల హృదయం గర్వంతో నిండిపోయిందన్నారు. మన్కి బాత్ 124వ ఎపిసోడ్లో భాగంగా ఆదివారం మాట్లాడుతూ.. ప్రస్తుతం పిల్లలు సైతం స్పేస్ సైన్స్ పై ఇంట్రెస్ట్ చూపిస్తున్నారని... త్వరలోనే ఇన్స్పైర్ మనక్ అభియాన్ పథకం తీసుకొస్తామని, విద్యార్థులను ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించే అవకాశం ఉ ంటుందన్నారు. ఈ పథకం కోసం ప్రతి పాఠశాల నుంచి ఐదుగురిని ఎంపిక చేస్తామని తెలిపారు.

ఇటీవల కాలంలో భారత్లో అనేక విశేషాలు జరిగాయని.. అవన్నీ ప్రతి ఇండియన్కీ గర్వకారణ మని ప్రధాని మోదీ అన్నారు. భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా ఐఎస్ఎస్కు వెళ్లి.. భూమిపైకి చేరుకోగానే దేశ ప్రజల హృదయం గర్వంతో నిండిపోయిందన్నారు. మన్కీ బాత్ 124వ ఎపిసోడ్ ఆదివారం ప్రసారమైంది. కార్యక్రమంలో ప్ర ధాని మాట్లాడుతూ... చంద్రయాన్ 3ని విజయవంతంగా ల్యాండింగ్ చేశామన్నారు. ప్రస్తుతం పిల్లలు సైతం స్పేస్ సైన్స్ పై ఇంట్రెస్ట్ చూపిస్తున్నారని.. త్వరలోనే.. ఇన్స్పైర్ మనక్ అభియాన్.. పథకం విద్యార్థులను ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించే కార్యక్రమాన్ని తీసుకువస్తున్నామన్నారు. ఈ పథ కం కోసం ప్రతి పాఠశాల నుంచి ఐదుగురిని ఎంపిక చేయబో తున్నామని వెల్లడించారు. భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారని ప్రశంసలు కురిపించారు.

నమో యాప్ ద్వారా సూచనలు, సలహాలు ఇవ్వొచ్చు.. ఇక, ప్రతి విద్యార్థి సరికొత్త ఆలోచనతో ముందుకు వస్తారని.. ఇప్పటి వరకు ఇందులో లక్షలాది మంది స్టూడెంట్స్ చేరారని ప్రధాని చెప్పారు. భారత్లో ఐదేళ్ల క్రితం 50 కంటే తక్కువ స్పేస్ స్టార్టప్స్ మాత్రమే ఉండేవి.. కానీ, ప్రస్తుతం స్పేస్ రంగంలో 200 కంటే ఎక్కువ స్టార్టప్స్ ఉన్నాయన్నారు. ఈ నెల 23న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకుంటామ. న్నారు. అయితే దీన్ని ఎలా జరుపుకుంటారు? అనేదానిపై తమ సలహాలు, సూచనలను నమో యాప్ ద్వారా తనకు తెలియజే యాలని నరేంద్ర మోడీ కోరాడు.

# కొండాపూర్లో రేవ్ పార్టీ భగ్నం

## ఏపీకి చెందిన తొమ్మిది మంది అరెస్ట్

## పరారీలో ఇద్దరు

## 1.91 గ్రాముల డ్రగ్స్ స్వాధీనం

## ఓజీ కుష్ గంజాయి పటివేత

## నాలుగుకార్లు 11 సెల్ ఫోన్లు స్వాధీనం



**హైదరాబాద్ :** వీకెండ్ వచ్చిందంటే చాలు.. స ర్వీస్ ఆపార్టుమెంట్ లో మద్యం.. విందులు.. డ్రగ్స్.. అమ్మాయిలు.. డాన్సులు.. ఇలా ఒకటేమిటీ ఎన్నో సాంఘిక చర్యలు జరుగు తున్నాయి. కొండాపూర్ ఏరియాలో ఎస్వీ నిలయం అనే సర్వీస్ అపార్ట్మెంట్ లో ఏపీకి చెందిన కొన్ని ముఠాలు వీకెండ్ సందర్భంగా హైదరాబాద్ కు తీసుకువచ్చి రేవ్ పార్టీలు నిర్వ హిస్తున్నారు. ఏపీలో ఉన్న కొంద రు డబ్బు ఉన్న వారు ఇక్కడ జ రుగుతున్న రేవ్ పార్టీకి వ స్తున్నారు. ఈ సమాచారం. ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో స్టేట్ ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ బీ టీం సీఐ సంధ్య బాలరాజు తన సిబ్బందితో రంగంలోకి దిగారు. అంటే అందరూ పట్టుబడ్డారు. ఇంతకాలం గుట్టుగా జరిగిన ఈ రేవ్ పార్టీలు బహిర్గతమ య్యాయి.

ఏపీకి చెందిన 11 మందిపై కేసు నమోదు.. 9 మంది అరెస్టు

రేవ్ పార్టీ పై ఎక్సైజ్ పోలీసులు దాడులు చేసి ఏపీకి చెందిన 11 మందిపై కేసు నమోదు చేసి 9 మందిని అరెస్ట్ చేశారు. విజయవా డకు చెందిన నాయుడు అలియాస్ వాసు, శివం రాయుడు అనే కొంతమంది ఫేక్ ఐడీలు క్రియేట్ చేసి.. ఏపీలో డబ్బున్న వాళ్లను హైద రాబాద్కు తీసుకొచ్చి.. ప్రతీ వీకెండ్ లో ఎంజాయ్ చేయించి తీసుకెళ్తు న్నట్లు గుర్తించారు. వీరి వద్ద నుంచి 2.080 కేజీల గంజాయి, 50 ఓజీ కుష్ గంజాయిని, 11.57 గ్రాముల మ్యాజిక్ ముష్రూమ్ను, 1.91 గ్రాముల డ్రగ్స్ స్వాధీనం చేసుకు న్నారు. అరెస్ట్ అయిన వారిలో కింగ్ కెన్ షేర్ రాహుల్, ఆర్గనైజర్లు ప్రవీణ్ కుమార్ అలియాస్ మన్నే, అప్పికోట్ల అశోక్ కుమార్, సమ్మెల సాయి కృష్ణ, హిట్ జోసఫ్, తోట కుమారస్వామి, అడపా యశ్వంత్, శ్రీదత్,నంద, సమతా, తేజ ఉన్నారు. వీరితో పాటు మరో ముగ్గురుపై కూడా కేసు నమోదు చేశారు. వారు పరారీలో ఉన్నట్లు సీఐ సంధ్య తెలిపారు. అరెస్టయిన వారిని శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసు స్టేషనకు అప్పగించారు. రేవ్ పార్టీపై దాడి చేసిన సమ యంలో అక్కడే ఉన్న నాలుగు కార్లు, పదకొండు సెల్ ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
28 జూలై
2025





# మైనర్లకూ పాన్ కార్డు ఇస్తారని తెలుసా..

## ఎలా అప్లై చేసుకోవాలంటే..





పాన్ కార్డు అంటే కేవలం పెద్దలకు సంబంధించిన విషయం మాత్రమే కాదు. ఇది పిల్లలకూ కీలకమే. ఆర్థిక వ్యవహారాల్లో అడ్డంకులు లేకుండా ఉండేందుకు పాన్ కార్డు అవసరం. పిల్లల భవిష్యత్తు కోసం మంచి ప్రణాళికకు పాన్ కార్డు అవసరమని నిపుణులు చెబుతున్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టం ప్రకారం, మైనర్లూ పాన్ కార్డు పొందొచ్చు.

సాధారణంగా పిల్లల ఆదాయాన్ని ఇన్‌కమ్ ట్యాక్స్ పరంగా చాలా సందర్భాల్లో పెద్దల ఆదాయంలో కలిపి చూపించినప్పటికీ కొన్ని సార్లు పిల్లల పాన్ కార్డులు కూడా అక్కరకు వస్తాయి. మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్, ఇతర పెట్టుబడి సాధనాల్లో పిల్లలను నామినీగా చేర్చాలనుకుంటే పాన్ కార్డు అవసరం. నటన, స్పోర్ట్స్, ఇతర వ్యాపకాల ద్వారా పిల్లలకు ఆదాయం వస్తుంటే ట్యాక్స్ మేనేజ్‌మెంట్ కోసం పాన్ కార్డు తప్పనిసరి. కొన్ని రకాల స్కాలర్‌షిప్ అబ్ధిదారులకు పాన్ కార్డు తప్పనిసరి. ఇక 18 ఏళ్ల లోపు ఉన్న వారి కోసం పాన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలంటే కొన్ని డాక్యుమెంట్స్ రెడీ చేసుకోవాలి. పిల్లల తల్లిదండ్రులు లేదా సంరక్షకుల అడ్రస్ ప్రూఫ్, గుర్తింపు కార్డు, చిన్నారి అడ్రస్ ప్రూఫ్, గుర్తింపు కార్డు ఉండాలి. అప్లికేషన్‌లో రాసిన వివరాలకు ఈ డాక్యుమెంట్స్‌లోని వివరాలకు మధ్య ఎలాంటి తేడా ఉండకూడదు. ఇక మైనర్ల పాన్ కార్డు దరఖాస్తు కోసం ఎన్ఎస్‌డీఎల్ వెబ్‌సైట్‌ను సందర్శించాలి. ఇందులో 'కొత్త పాన్' ఆప్షన్‌ను ఎంచుకోవాలి. మైనర్ దరఖాస్తుదారుడి పూర్తి పేరు, పుట్టిన తేదీ, మొబైల్ నెంబర్, ఈమెయిల్ ఐడీని అప్లికేషన్ ఫార్మ్‌లో నింపాలి. క్యాప్చా ఎంటర్ చేశాక సబ్మిట్ బటన్‌ను క్లిక్ చేయాలి. అన్నీ మరోసారి సరిచూసుకున్నాక 'ప్రొసీడ్ విత్ పాన్ అప్లికేషన్ ఫార్మ్' ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. మీ వద్ద ఉన్న డాక్యుమెంట్ ప్రూఫ్స్, ఆధార్ వివరాలను కూడా జత చేయాలి. అనంతరం ఆన్‌లైన్‌లో ఫీజు కూడా చెల్లించాలి. ఇలా దరఖాస్తు చేసుకున్నాక, వెరిఫికేషన్ జరుగుతుంది. ఆ తరువాత 15 రోజుల లోపు కార్డు జారీ అవుతుంది.

# ఈ ఫుడ్స్ తింటే మీ బ్రెయిన్ ఖతం

## న్యూరోసర్జన్ల హెచ్చరిక..



మనం తినే ఆహారం మెదడుపై పెను ప్రభావం చూపెడుతుందని న్యూరోసర్జన్లు హెచ్చరిస్తున్నారు. కాబట్టి, జీవితాంతం మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కొన్ని ఆహారాల జోలికి అస్సలు వెళ్లకూడదు. అయితే, మనం సాధారణంగా తినే ఫుడ్స్ మెదడుకు సైలెంట్‌గా చేటు చేస్తున్నాయని న్యూరో డాక్టర్లు చెబుతున్నారు. ముఖ్యంగా మూడు రకాల ఆహారాల జోలికి అస్సలు వెళ్లొద్దని హెచ్చరిస్తున్నారు.

డీప్ ఫ్రై చేసిన ఆహారాలు, ప్యాకెట్స్‌లో లభించే ఫుడ్స్‌లో ట్రాన్స్ ఫ్యాట్ అధికంగా ఉంటుంది. చిప్స్ నుంచి పేస్ట్రీల వరకూ అనేక ఫుడ్స్ ఈ కోవలోకే వస్తాయి. ట్రాన్స్ ఫ్యాట్స్ వల్ల మెదడులో ఇన్‌ఫ్లమేషన్ పెరుగుతుంది. దీర్ఘకాలంలో ఇది అనేక మెదడు సమస్యలకు దారి తీస్తుంది. ట్రాన్స్ ఫ్యాట్ అధికంగా ఉన్న ఆహారాలకు బదులు కూరగాయలు, తృణధాన్యాలతో ఇంట్లో వండుకున్న ఆహారం తింటే బెటరని నిపుణులు చెబుతున్నారు.

చక్కెర అధికంగా ఉండే పానీయాలు మెదడుకూ చేటు చేస్తాయి. వీటి కారణంగా రక్తంలో చక్కెర స్థాయిలు సడెన్‌గా పెరుగుతాయి. ఇది బ్రెయిన్ ఫ్యాటిగ్‌కు దారి తీస్తుంది. దీర్ఘకాలంలో మెదడు కుంచించుకుపోతుంది. చక్కెర పానీయాల కారణంగా మెదడు సైజు తగ్గే అవకాశం ఉందని ఇప్పటికే పలు అధ్యయనాలు రుజువు చేశాయి. కాబట్టి, ఇలాంటి డ్రింక్స్‌కు బదులు హెర్బల్ టీ, చక్కెర లేని ఇతర ప్రత్యామ్నాయాల వైపు మళ్లితే మంచిదని నిపుణులు చెబుతున్నారు.

ఇక అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్‌తో జీర్ణవ్యవస్థకు మెదడుకు మధ్య ఉన్న సంబంధం దెబ్బతింటుందని న్యూరోసర్జన్స్ చెబుతున్నారు. పేగుల ఆరోగ్యం దెబ్బతిన్నప్పుడు ఇన్‌ఫ్లమేషన్ పెరిగి మెదడులో న్యూరోట్రాన్స్‌మిటర్ల పనితీరు కూడా దెబ్బతింటుంది. ఫలితంగా ఆందోళన, డిప్రెషన్, మెదడు సామర్థ్యాలు తగ్గడం వంటి సమస్యలు ఎదురవుతాయి. కాబట్టి, మెదడు ఆరోగ్యం కోసం పండ్లు, కూరగాయలు, లీన్ ప్రొటీన్ అధికంగా ఉన్న ఆహారాలు తీసుకోవాలని న్యూరో డాక్టర్స్ చెబుతున్నారు.

# ఈ ఒక్క జ్యూస్‌తో గుండె జబ్బులన్నీ మాయం..




ఈ మధ్య కాలంలో గుండె జబ్బులు బాగా పెరిగిపోయాయి. చిన్న పిల్లల దగ్గరినుంచి ముసలి వాళ్ల దగ్గరి వరకు అందరూ గుండెపోటుల బారిన పడుతున్నారు. అప్పటి వరకు ఎంతో ఆరోగ్యంగా ఉన్న వారు కూడా ఇట్టే ప్రాణాలు కోల్పోతున్నారు. దేశంలో కార్డియాక్ అరెస్ట్ మరణాలు తారా స్థాయికి చేరాయి. ఇలాంటి సమయంలో గుండె ఆరోగ్యంపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గుండె ఆరోగ్యం మెరుగుపడాలన్నా.. భవిష్యత్తులో గుండె పోట్ల బారినపడే అవకాశం తగ్గాలన్నా..

ఓ జ్యూస్‌ను మన డైట్‌లో చేర్చుకోవాలి. ఆ జ్యూస్‌తో కేవలం గుండె ఆరోగ్యమే కాదు.. ఇతర అవయవాల పనితీరు కూడా మెరుగుపడుతుంది. ఆ జ్యూసే.. బీట్ రూట్ జ్యూస్. బీట్ రూట్ జ్యూస్ తాగటం వల్ల గుండె పని తీరు మెరుగుపడుతుందని, గుండె జబ్బులు వచ్చే అవకాశం చాలా వరకు తగ్గుతుందని ఓ పరిశోధనలో తేలింది. యూనివర్శిటీ ఆఫ్ ఎక్సెటర్‌కు చెందిన శాస్త్రవేత్తలు 70 ఏళ్ల వయసులో ఉన్న కొంతమందిపై పరిశోధనలు చేశారు. వారి డైట్‌లో బీట్ రూట్ జ్యూస్ చేర్చారు.

ఆ జ్యూస్ తాగటం మెదలెట్టిన కొన్ని రోజులకే వారి బీపీ సాధారణ స్థితిలోకి వచ్చేసింది. ముసలి వాళ్లకే కాదు అత్యధిక స్థాయిలో నైట్రేట్స్ కల్గిన ఈ జ్యూస్ వల్ల యువకులకు కూడా చాలా లాభాలు ఉన్నాయని పరిశోధకులు అంటున్నారు. నోట్లో, పొట్టలో గుడ్ బ్యాక్టీరియా పెరుగుతుందని వెల్లడించారు. బీట్ రూట్ జ్యూస్ తాగగానే .. అందులోని నైట్రేట్స్ .. నైట్రిక్ ఆక్సైడ్‌గా మారి.. రక్త నాళాలను రిలాక్స్ చేస్తాయని అన్నారు. తద్వారా హై బీపీతో పాటు గుండె జబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుందని వెల్లడించారు.

# ఈ అలవాట్లు మీకు ఉన్నాయా..?

## అయితే మీ లివర్ ప్రమాదంలో పడుతుంది జాగ్రత్త..!



మన శరీరంలో అంతర్గతంగా ఉన్న అతి పెద్ద అవయవాల్లో లివర్ ఒకటి. ఇది సుమారుగా 500 కు పైగా జీవక్రియలను నిర్వర్తిస్తుంది. రక్తంలో ఉన్న మలినాలు, టాక్సిన్లను బయటకు పంపించడం, మనం తీసుకునే ఔషధాలను, ఆహారంలో ఉండే పోషకాలను శరీరానికి అందేలా చూడడం, మనం తిన్న ఆహారం జీర్ణం అయ్యేందుకు అవసరం అయిన పైత్య రసాన్ని ఉత్పత్తి చేయడం వంటి అనేక పనులు చేస్తుంది. అయితే మనం పాటించే అలవాట్లు, తినే ఆహారం కారణంగా తరచూ లివర్‌పై భారం పడుతుంది. దీంతో దీర్ఘకాలంలో అది లివర్ డ్యామేజ్ అయ్యేందుకు దారి తీస్తుంది. లివర్ డ్యామేజ్ అయ్యేందుకు దారి తీసే కారణాల్లో మద్యం సేవించడం కూడా ఒకటి. ప్రస్తుతం చాలా మంది అధికంగా మద్యాన్ని సేవిస్తున్నారు. ఆల్కహాల్ అనేది లివర్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. మద్యం సేవించిన తరువాత దాన్ని శరీరం నుంచి బయటకు పంపించేందుకు లివర్ తీవ్రంగా శ్రమిస్తుంది.

### మద్యం సేవించడం..

తరచూ మద్యం సేవిస్తే ఒకానొక దశలో లివర్ పనితీరు మందగిస్తుంది. దీంతో శరీరంలో టాక్సిన్లు పేరుకుపోతాయి. ఫలితంగా లివర్ డ్యామేజ్ అవుతుంది. మద్యం అధికంగా సేవించేవారికి ఫ్యాటీ లివర్ అనే సమస్య వస్తుంది. మద్యం సేవించడం కారణంగా శరీరంలో అధికంగా ఉండే కొవ్వును లివర్ కరిగించలేదు. దీంతో ఆ కొవ్వు లివర్‌లో పేరుకుపోతుంది. దీర్ఘకాలంలో ఇది ఫ్యాటీ లివర్‌కు దారి తీస్తుంది. కనుక మద్యం అతిగా సేవించకూడదు. కొందరు మద్యం ప్రియులకు లివర్ సిర్రోసిస్ అనే జబ్బు కూడా వస్తుంది. ఇది మరీ మద్యం శృతి మించి తాగితే వస్తుంది. చాలా ప్రమాదకరమైంది. కనుక మద్యం అధికంగా సేవిస్తున్న వారు జాగ్రత్తగా ఉండాలి. దాన్ని మానే ప్రయత్నం చేయాలి. లేదంటే లివర్ డ్యామేజ్ అవుతుంది.

### ఆహారాలు..

కొందరు మద్యం సేవించకపోయినా, నాన్ వెజ్ వంటి ఆహారాలను అధికంగా తినకపోయినా వారి లివర్ డ్యామేజ్ అవుతుంది. అందుకు కారణం అలాంటి వారు చిరు తిళ్లను అధికంగా తినడమే. చిరు తిళ్లను, స్వీట్లను అధికంగా తిన్నా కూడా లివర్‌లో కొవ్వు పేరుకుపోతుంది. ఇది నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ సమస్యకు కారణం అవుతుంది. నాన్ వెజ్‌ను అధికంగా తిన్నా కూడా ఈ సమస్య వస్తుంది. కనుక ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలి. ప్రాసెస్ చేయబడిన ఆహారాలు, వేపుళ్లు, ఇతర జంక్ ఫుడ్‌లో ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉంటాయి. ఇవి అనారోగ్యకరమైన కొవ్వులు. శరీరంలో ఇవి అధికంగా చేరితే కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగి లివర్‌లో సైతం కొవ్వు చేరుతుంది. ఇది ఫ్యాటీ లివర్‌కు కారణం అవుతుంది. కనుక ఆరోగ్యకరమైన ఆహారాలను తినాలి. పండ్లు, కూరగాయలను తింటుంటే మేలు జరుగుతుంది.

### మందులు..

కొన్ని రకాల మందులను దీర్ఘకాలంగా వాడడం వల్ల కూడా లివర్ డ్యామేజ్ అవుతుంది. జ్వరం తగ్గేందుకు కారణం అయ్యే పారాసిటమాల్ (డోలో) వంటి మందులు, పెయిన్ కిల్లర్ ఔషధాలు వంటి వాటిని దీర్ఘకాలంగా ఉపయోగిస్తే వాటి ప్రభావం లివర్‌పై పడి లివర్ డ్యామేజ్ అయ్యేందుకు కారణం అవుతాయి. అలాగే నిత్యం గంటల తరబడి కూర్చుని పనిచేసే వారి లివర్ డ్యామేజ్ అయ్యేందుకు కూడా అవకాశాలు అధికంగా ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు. రోజూ కనీసం 30 నిమిషాల పాటు తేలికపాటి వాకిం గ్ అయినా చేయాలని సూచిస్తున్నారు. పొగ తాగడం కూడా లివర్ డ్యామేజ్‌కు దారి తీస్తుంది. చాలా మంది రోజూ పెట్టెల కొద్ది సిగరెట్లను కాలుస్తుంటారు. ఇది లివర్‌కు మంచిది కాదు. ఇలా కొన్ని రకాల కారణాల వల్ల లివర్ డ్యామేజ్ అవుతుంది. కనుక ఆయా విషయాల్లో జాగ్రత్తగా ఉండడం మంచిది.

# రోజూ పరగడుపునే 2 తులసి ఆకులను నమిలి తినడం మరిచిపోకండి.. ఎందుకంటే..?



సాధారణంగా చాలా మంది ఇండ్లలో తులసి చెట్టు ఉంటుంది. హిందువులు తులసి చెట్టును పవిత్రంగా భావించి పూజలు కూడా చేస్తుంటారు. అయితే ఆయుర్వేదంలో తులసికి ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. దీన్ని క్వీన్ ఆఫ్ హెర్బ్స్‌గా పిలుస్తారు. ఈ మొక్క ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. పలు ఆయుర్వేద ఔషధాలను తయారు చేయడంలోనూ తులసి ఆకులను ఉపయోగిస్తారు. తులసి ఆకులను 2 లేదా 3 తీసుకుని రోజూ ఉదయం పరగడుపునే నమిలి తింటుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. తులసి ఆకుల్లో అడాప్టొజెనిక్ గుణాలు ఉంటాయి. అంటే ఈ ఆకులను తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట ప్రశాంతంగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

### సీజనల్ వ్యాధులకు చెక్..

తులసి ఆకుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి అధికంగా ఉంటుంది. యూజినాల్ అనే సమ్మేళనం కూడా అధికంగానే ఉంటుంది. అందువల్ల తులసి ఆకులు యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటాయి. ఈ ఆకులను తింటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లు, రోగాలను తగ్గిస్తుంది. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి సైతం త్వరగా కోలుకుంటారు. తులసి ఆకులతో తయారు చేసే ఔషధాలను శ్వాసకోశ సమస్యలను తగ్గించేందుకు సైతం ఉపయోగిస్తున్నారు. ఈ ఆకులను తింటే గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాసనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోయి గాలి సరిగ్గా లభిస్తుంది. ఆస్తమా ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తాయి.

### డయాబెటిస్ ఉన్నవారికి..

తులసి ఆకులను పరగడుపునే తింటుంటే జీర్ణశక్తి పెరుగుతుంది. ఈ ఆకులను తినడం వల్ల పలు జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. దీంతో అజీర్తి ఏర్పడదు. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. తులసి ఆకులను తినడం వల్ల శరీరంలో ఉన్న వ్యర్థాలు బయటకు పోతాయి. ముఖ్యంగా జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలను శరీరం సులభంగా బయటకు పంపిస్తుంది. దీంతో శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ఈ ఆకులను పరగడుపునే తింటుంటే మలబద్దకం తగ్గుతుంది. షుగర్ ఉన్నవారికి తులసి ఆకులు ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకుల్లో ఉండే సమ్మేళనాలు ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచేలా చేస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు రోజూ ఈ ఆకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

### దంతాలు, చిగుళ్లకు..

తులసి ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉన్న కారణంగా గుండెకు ఎంతో మేలు చేస్తాయి. కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గేలా చేస్తాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. తులసి ఆకులను నోట్లో వేసుకుని బాగా నమిలి తింటుంటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గిపోతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా ఆరోగ్యంగా మారుతాయి. తులసి ఆకులను తింటుంటే వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో చర్మ కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. చర్మం పునరుత్తేజం చెందుతుంది. చర్మం కాంతివంతంగా మారి ఆరోగ్యంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఇలా తులసి ఆకులను తినడం వల్ల ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
28 జూలై
2025



# ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టు డ్రా

## గిల్, జడేజా, సుందర్ శతక ధమాకా.. మాంచెస్టర్‌లో మరో చరిత్ర... భారత్ రెండో ఇన్నింగ్స్ 425/4

మాంచెస్టర్: భారత్ పోరాటం అద్భుతం, అనిర్వచనీయం! ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టులో టీమ్‌ఇండియా పోరాడిన తీరు కలకాలం గుర్తుండిపోతుంది. స్కోరుబోర్డుపై కనీసం ఒక పరుగు చేరకముందే రెండు కీలక వికెట్లు కోల్పోయిన భారత్.. మాంచెస్టర్‌లో ఇంగ్లండ్‌కు మూడు చెరువుల నీళ్లు తాగించింది. గెలుపు ఆశలు వదులుకున్న వేళ కనీసం డ్రా అయినా చాలు అనుకున్న అభిమానుల ఆశలకు అనుగుణంగా తుదికంటా కొట్లాడింది. పోరాడితే పోయేదేమి లేదన్న తరహాలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ శతక విజృంభణతో మాంచెస్టర్ పరుగుల వానలో తడిసిముద్దయ్యింది. వికెట్ల కోసం విరామమెరుగకుండా దాడి చేసి అలసిపోయిన ఇంగ్లండ్ డ్రా కోసం చేతులు కలిపే పరిస్థితి తీసుకొచ్చింది. ఇంగ్లండ్ బౌలర్ల సహనానికి పరీక్ష పెడుతూ గిల్, రాహుల్ బలమైన పునాది వేస్తే జడేజా, సుందర్ చారిత్రక ఇన్నింగ్స్‌తో మ్యాచ్‌కు వన్నె తెచ్చారు. గిల్ నిష్క్రమణతో భారత్‌ను కట్టడి చేద్దామనుకున్న స్టోక్స్‌సేన ఆశలపై జడేజా, సుందర్ ద్వయం నీళ్లు గుమ్మరించింది. ఐదు రోజుల పాటు నువ్వానేనా అన్నట్లు సాగిన నాలుగో టెస్టు డ్రా కాగా, సిరీస్ మరింత రసవత్తరంగా మారింది.



సుదీర్ఘ భారత క్రికెట్‌లో మరో మరుపురాని మ్యాచ్! ప్రత్యర్థి మనపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన వేళ పోరాటాన్ని అణు-వణువున నింపుకున్న టీమ్‌ఇండియా కొట్లాడిన తీరు మాటలకందనిది. సున్నా పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన భారత్‌ను గిల్, రాహుల్, జడేజా, సుందర్ ఒడ్డున పడేసిన తీరు అచిరకాలం గుర్తుండిపోతుంది. భారత్, ఇంగ్లండ్ మధ్య ఆదివారం ముగిసిన నాలుగో టెస్టు డ్రా గా ముగిసింది. ఫలితంగా ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో టీమ్‌ఇండియా 1-2తో వెనుకంజలో కొనసాగుతున్నది. తొలుత ఓవర్‌నైట్ స్కోరు 174/2తో ఆఖరి రోజు రెండో ఇన్నింగ్స్‌కు దిగిన టీమ్‌ఇండియా 143 ఓవర్లలో 425/4 స్కోరు చేసింది.

మాంచెస్టర్‌లో గత చరిత్రను తిరగరాస్తూ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(238 బంతుల్లో 103, 12ఫోర్లు) పాటు జడేజా(206 బంతుల్లో 101 నాటౌట్, 9ఫోర్లు, సిక్స్), సుందర్(185 బంతుల్లో 107 నాటౌట్, 13ఫోర్లు, సిక్స్) శతకాలతో విజృంభించారు. ఓపెనర్ కేఎల్ రాహుల్(90) తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. వోక్స్(2/67)కు రెండు వికెట్లు దక్కగా, ఆర్చర్, స్టోక్స్ ఒక్కో వికెట్ తీశారు. సెంచరీకి తోడు ఆరు వికెట్లు తీసిన స్టోక్స్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఈనెల 31 నుంచి ఓవల్ వేదికగా ఇరు జట్ల మధ్య చివరిదైన ఐదో టెస్టు జరుగనుంది.

**శతక ధమాకా:**

మాంచెస్టర్ టెస్టులో భారత్ పోరాటాన్నే నమ్ముకుంది. కొండలా కనిపిస్తున్న పరుగుల భారాన్ని తమ భుజస్కంధాలపై మోస్తూ గిల్, రాహుల్, జడేజా, సుందర్ ఇంగ్లండ్ సిరీస్ గెలుపు ఆశలను వమ్ముచేశారు. ఓవర్‌నైట్ స్కోరుతో ఆఖరి రోజు రెండో ఇన్నింగ్స్‌కు దిగిన టీమ్‌ఇండియాకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. మ్యాచ్ మొదలైన ఎనిమిది ఓవర్లకు రాహుల్ ఔట్ కావడంతో టీమ్‌ఇండియా శిబిరంలో ఆందోళన నెలకొన్నది. ఆర్చర్ బౌలింగ్‌లో రాహుల్ వికెట్ల ముందు అడ్డంగా దొరికిపోవడంతో 10 పరుగుల తేడాతో సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. దీంతో మూడో వికెట్‌కు 188 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది.




పంత్ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన సుందర్..గిల్‌కు జతకలిశాడు. ఓవైపు బ్యాటింగ్ భారాన్ని మోస్తున్న గిల్ ఈ సిరీస్‌లో మరో సెంచరీ ఖాతాలో వేసుకుని ఇంగ్లండ్‌కు దీటైన సవాలు విసిరాడు. సాఫీగా సాగుతున్న క్రమంలో ఆర్చర్ బౌలింగ్‌లో కీపర్ స్మిత్ క్యాచ్‌తో గిల్ ఔట్ కావడంతో మళ్లీ అభిమానుల్లో ఆందోళన పెరిగింది. ఓవైపు గాయంతో పంత్ ఆడేది అనుమానంగా మారగా, సుందర్, జడేజాలో ఏ ఒక్కరూ ఔటైనా మ్యాచ్ ఇంగ్లండ్ వశమైనట్లే. కానీ 223/4 స్కోరుతో లంచ్‌కు వెళ్లిన టీమ్‌ఇండియా మళ్లీ వెనుదిరిగి చూడలేదు. జడేజా, సుందర్ ద్వయం.. ఇంగ్లండ్ బౌలర్లకు పరీక్ష పెట్టారు.

పిచ్‌పై పూర్తి అవగాహనకు వచ్చిన ఈ ఇద్దరు క్రీజులో నిలదొక్కుకోవడంతో టీ విరామ సమయానికి భారత్ 322/4తో మెరుగ్గా కనిపించింది. అప్పటికే 11 పరుగుల ఆధిక్యంలో ఉన్న టీమ్‌ఇండియాను జడేజా, సుందర్ అద్భుతంగా నడిపించారు. ఆఖర్లో స్టోక్స్ డ్రా కోసం హ్యాండ్‌షేక్ ఇచ్చినా..సెంచరీలతో టెస్టుకు జడేజా, సుందర్ ఘనమైన ముగింపు ఇచ్చారు. వీరిద్దరు ఐదో వికెట్‌కు అజేయంగా రికార్డు స్థాయిలో 203 రన్స్ జోడించడం విశేషం.

ఒక సిరీస్‌లో నాలుగు భారత బ్యాటర్లు(గిల్, పంత్, రాహుల్, జడేజా) నాలుగు వందలకు పైగా స్కోర్లు చేయడం ఇది తొలిసారి.

సున్నా పరుగులకే 2 వికెట్లు కోల్పోయి మూడో వికెట్‌కు 188 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడం టెస్టుల్లో భారత్‌కు ఇదే తొలిసారి.

ఒక సిరీస్‌లో అత్యధిక సెంచరీలు చేసిన జాబితాలో గిల్(నాలుగు సెంచరీలు)నిలిచాడు. గతంలో గవాస్కర్, కోహ్లీ నాలుగుసెంచరీలు చేశారు.

ఒక సిరీస్‌లో నాలుగు సెంచరీలు చేసిన మూడో కెప్టెన్‌గా గిల్ నిలిచాడు.

722 ఇంగ్లండ్‌తో సిరీస్‌లో గిల్ చేసిన పరుగులివి. గిల్ కంటే ముందు భారత్ తరఫున గవాస్కర్ వెస్టిండీస్‌పై 774, 732 పరుగులు చేశాడు.

**సంక్షిప్త స్కోర్లు**


భారత్ తొలి ఇన్నింగ్స్: 358 ఆలౌట్, ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 669 ఆలౌట్, భారత్ రెండో ఇన్నింగ్స్: 425/4(జడేజా 107 నాటౌట్, గిల్ 103,సుందర్ 101 నాటౌట్, వోక్స్ 2/67, స్టోక్స్ 1/33)

# దివ్య, హంపి రెండో గేమ్ డ్రా

## నేడు టైబ్రేక్‌లో తేలనున్న ఫలితం... మహిళల చెస్ ప్రపంచకప్

బతుమి(జార్జియా): ప్రతిష్టాత్మక మహిళల చెస్ ప్రపంచకప్ ఫైనల్ పోరులో డ్రాల పర్వం కొనసాగుతున్నది. ఆదివారం భారత ప్లేయర్లు కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్ మధ్య జరిగిన రెండో గేమ్ డ్రాగా ముగిసింది. దీంతో క్లాసిక్ విభాగంలో రెండు గేములు పూర్తయ్యే సరికి హంపి, దివ్య స్కోరు 1-1తో సమైమైంది. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన రెండో గేమ్ 34 ఎత్తుల వద్ద డ్రాగా ముగిసింది. విజేతను నిర్ణయించేందుకు సోమవారం జరిగే టైబ్రేక్‌లో హంపి, దివ్య అమీతుమీ తేల్చుకోనున్నారు. గేమ్ విషయానికొస్తే ఓవైపు వెటరన్ ప్లేయర్ హంపి తెల్లపావులతో బరిలోకి దిగగా, ఇంటర్నేషనల్ మాస్టర్ దివ్య ఆది నుంచే దూకుడు కనబరిచింది.

క్వీన్ పాన్‌తో దాడిని ప్రారంభించిన దివ్య ఒకింత ఇబ్బంది ఎదుర్కొంది. అయితే ఎదురుదాడి చేసే ప్రయత్నంలో పాన్‌ను వదిలిపెట్టుకున్న హంపి..ఈ క్రమంలో రెండు బిషప్‌లను కోల్పోయింది. తన తప్పులను సరిదిద్దుకునే ప్రయత్నంలో పాన్‌ను తిరిగి దక్కించుకున్న హంపికి దివ్య పదే పదే చెక్‌తో గేమ్‌ను రసవత్తరంగా మారింది. అయితే మధ్యేమార్గంగా ఇద్దరు 34 ఎత్తుల వద్ద డ్రాకు అంగీకరించడంతో పోరు ముగిసింది. సోమవారం ఇద్దరి మధ్య టైబ్రేక్ పోరు 15 నిమిషాల చొప్పున రెండు గేములు జరుగనున్నాయి.








# సౌత్‌జోన్ కెప్టెన్‌గా తిలక్‌వర్మ

**బెంగళూరు:** హైదరాబాద్ స్టార్ క్రికెటర్ ఠాకూర్ తిలక్‌వర్మ..దులీప్ ట్రోఫీలో సౌత్-జోన్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇంగ్లండ్ కౌంటీల్లో నిలకడగా రాణిస్తున్న తిలక్‌వర్మ..వచ్చే నెలలో జరుగనున్న దులీప్‌ట్రోఫీలో సౌత్‌జోన్ టీమ్‌కు నాయకత్వం వహించనున్నాడు. ప్రస్తుతం కౌంటీల్లో హంప్‌షైర్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న తిలక్ నాలుగు మ్యాచ్‌ల్లో వరుసగా 100, 56, 47, 112 పరుగులతో దుమ్మురేపుతున్నాడు. తిలక్ ప్రదర్శనను పరిగణనలోకి తీసుకున్న సెలెక్టర్లు కెప్టెన్‌గా అవకాశం కల్పించారు. హైదరాబాద్ నుంచి తిలక్‌తో పాటు తన్మయ్ అగర్వాల్ చోటు దక్కించుకున్నాడు. గత రంజీ సీజన్‌లో నిలకడగా రాణించిన నలుగురు కేరళ క్రికెటర్లు అజారుద్దీన్, నిదీశ్, బాసిల్, సల్మాన్ నిజార్..16 మందితో కూడిన సౌత్‌జోన్ జట్టుకు ఎంపికయ్యారు.

# బ్యాడ్మింటన్ చాంప్ శశాంక్

## ముగిసిన రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ పోటీలు



తెలంగాణ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం వరంగల్‌లో ముగిశాయి. బాలుర సింగిల్స్ ఫైనల్లో శశాంక్(నల్లగొండ)15-11, 17-15తో యువసూర్య(హైదరాబాద్)పై గెలిచి టైటిల్ దక్కించుకున్నాడు. బాలికల సింగిల్స్ తుదిపోరులో సరయు(హైదరాబాద్) 9-15, 15-12, 15-12తో ప్రాంజల(రంగారెడ్డి)పై విజయంతో ట్రోఫీ కైవసం చేసుకుంది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ సాయి హర్షిత్, వెస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్, మాదాపూర్ డీసీపీ శోభన్‌కుమార్, అంతర్జాతీయ క్రీడాకారుడు సీఎం శశిధర్ పాల్గొని విజేతలకు ట్రోఫీలు అందజేశారు.

# హెూరాహెూరీగా సెయిలింగ్



హుసేన్‌సాగర్ వేదికగా సికింద్రాబాద్ సెయిలింగ్ క్లబ్ ఆధ్వర్యంలో యూత్ ఓపెన్ రెగెట్టా పోటీలు హెూరాహెూరీగా సాగుతున్నాయి. ఆదివారం బలమైన ఈదురు గాలుల కారణంగా అప్టిమిస్టిక్ గ్రీన్ విభాగంలో రేసులను వాయిదా వేయాల్సి వచ్చింది. అప్టిమిస్టిక్ మెయిన్ ఫ్లీట్‌లో ఎన్‌వైఎస్‌సీకి చెందిన రిజ్వాన్ అగ్రస్థానంలో నిలువగా, బాలికల కేటగిరీలో శ్రింగారి రాయ్ టాప్‌లో నిలిచింది. ఐఎల్‌సీఏ 4 క్లాస్ బాలుర విభాగంలో రమాకాంత్, తులసి సత్తాచాటారు. 420మిక్స్‌డ్ క్లాస్‌లో టీఎస్‌ఏ క్లబ్‌కు చెందిన తనూజ కామేశ్వర్, శ్రవణ్ అగ్రస్థానంలో నిలువగా, 29ఈఆర్ క్లాస్‌లో అజయ్, సత్యమ్ అద్భుత ప్రదర్శన్‌తో ఆకట్టుకున్నారు.

CINEMA

సోమవారం
28 జూలై
2025

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News





# హృతిక్ కన్నా తారక్ కు ఎక్కువే.. కానీ ఓ ట్విస్ట్!

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ లీడ్ రోల్స్ లో వార్-2 మూవీ రూపొందిన విషయం తెలిసిందే. బ్లాక్ బస్టర్ హిట్ చిత్రం వార్ కు సీక్వెల్ గా రాబోతున్న ఆ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. బీటౌన్ క్రేజీ బ్యూటీ కియారా అద్వాణీ హీరోయిన్ గా కనిపించనున్నారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ లో భాగంగా ఆరో సినిమాగా ప్రేక్షకుల ముందుకు రానున్న వార్-2ను భారీ బడ్జెట్ తో ఆదిత్య చోప్రా నిర్మించారు. ఆ సినిమాతోనే మన తారక్.. బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. ఆర్ఆర్ఆర్ అక్కడ వేరే లెవెల్ హిట్ అవ్వగా.. ఇప్పుడు డైరెక్ట్ హిందీ మూవీతో సందడి చేస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆడియన్స్ లో మంచి బజ్ క్రియేట్ చేసింది. నిజానికి టీజర్ కు మిక్స్ డ్ రెస్పాన్స్ రాగా.. ట్రైలర్ తో అంతా సెట్ చేశారు మేకర్స్. ఇంకాస్త సూపర్ ప్రమోషనల్ కంటెంట్ ను రిలీజ్ చేస్తే చాలు.. రజినీ కూలీ మూవీకి ఉన్న హైప్ తో ఈక్వెల్ హైప్ రావడం పక్కా. ఏదేమైనా ఆగస్టు 14వ తేదీన విడుదల కానున్న వార్-2 సినిమా కోసం అటు బాలీవుడ్.. ఇటు టాలీవుడ్ మూవీ లవర్స్ వెయిట్ చేస్తున్నారని చెప్పాలి. అదే సమయంలో ఇప్పుడు సోషల్ మీడియాలో సినిమా బడ్జెట్, రెమ్యునరేషన్స్ కోసం జోరుగా చర్చ సాగుతోంది. హృతిక్ రోషన్ కన్నా ఎన్టీఆర్ ఎక్కువ పారితోషకం తీసుకున్నారని వినికిడి. అయితే వార్-2 మూవీకి గాను జూనియర్ ఎన్టీఆర్ రూ.70 కోట్లు అందుకున్నారని టాక్ వినిపిస్తోంది. హృతిక్ రోషన్ రూ.50 కోట్లు తీసుకున్నారని.. కానీ సినిమా రిలీజ్ అయ్యాక వచ్చే లాభాల్లో ప్రాఫిట్ షేరింగ్ తీసుకునే ఒప్పందం కుదుర్చుకున్నారని సమచారం. కియరా రూ.15 కోట్లు, అయాన్ ముఖర్జీ రూ.30 కోట్లు అందుకున్నారని తెలుస్తోంది. పారితోషికాలు కాకుండా సినిమా ప్రొడక్షన కాస్ట్ రూ.220 కోట్లు అంట. మరి మూవీ ఎలాంటి విజయం సాధిస్తుందో వేచి చూడాలి.

# పవన్‌తో విభేదాలు.. మరో క్లారిటీ ఇచ్చిన క్రిష్!



హరిహర వీరమల్లు మూవీకి సంబంధించిన వివాదాలు, ప్రచారం, కలెక్షన్లతో టాలీవుడ్‌లో పవన్ కళ్యాణ్ మరోసారి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ అయ్యాడు. మాస్ యాక్షన్ సినిమాల తర్వాత ఆయన ఎప్పటికీ గుర్తుండిపోయేలా పీరియాడిక్ డ్రామాలో నటించడం పవన్ అభిమానులకు కొత్త అనుభూతిని ఇచ్చింది. సినిమా రిలీజ్ అయిన తొలి రోజే పెద్ద సంఖ్యలో అభిమానులు థియేటర్ల వద్ద సందడి చేశారు. ముఖ్యంగా పెయిడ్ ప్రీమియర్స్ తో పాటు వరల్డ్ వైడ్ రిలీజ్‌తో హరిహర వీరమల్లు భారీ ఓపెనింగ్స్ సాధించింది. ఇంతవరకు పవన్ కళ్యాణ్ తో, దర్శకుడు క్రిష్ విభేదాల కారణంగానే ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారని వార్తలు వెలువడిన సంగతి తెలిసిందే. కొన్ని మీడియా వర్గాల్లో ఈ విషయం మీద ఎప్పటికప్పుడు చర్చ జరుగుతూ వచ్చింది. కానీ సినిమా ప్రమోషన్లలో పవన్ క్లియర్‌గా క్రిష్‌ను పొగడడం, మరోవైపు క్రిష్ కూడా మూవీ టీమ్‌కి బెస్ట్ విషెస్ చెబుతూ, పవన్‌తో తనకు ఎలాంటి మనస్పర్థలు లేవని చెప్పడం తాజా హాట్ టాపిక్ అయింది. ఇటీవల 'ఘాటి' సినిమా ప్రమోషన్లలో పాల్గొన్న క్రిష్, మళ్లీ ఇదే ప్రశ్న ఎదురవ్వడంతో స్పష్టమైన సమాధానం ఇచ్చాడు. "పవన్ కళ్యాణ్‌తో నాకు ఎలాంటి విభేదాలు లేవు. వచ్చిన వార్తల్లో నిజం లేదు. అన్నీ అనుకూలిస్తే భవిష్యత్తులో ఆయనతో మరో సినిమా చేసేందుకు కూడా సిద్ధమే" అని క్లారిటీ ఇచ్చాడు. క్రియేటివ్ డిఫరెన్స్‌లు కూడా లేవని స్పష్టం చేశాడు. అంతేకాదు, గతంలో పవన్ కూడా ఒక ఇంటర్వ్యూలో, హరిహర వీరమల్లు కథను విన్నప్పుడు క్రిష్‌పై చాలా ఇంప్రెస్ అయ్యానని చెప్పిన విషయం తెలిసిందే.


ఈ మధ్యే పవన్ కళ్యాణ్ కూడా సినిమా రిలీజ్ సందర్భంగా, క్రిష్ వంటి దర్శకుడితో కలిసి పనిచేయడం గొప్ప అనుభవమని పాజిటివ్‌గా వ్యాఖ్యానించారు. అలాగే నిర్మాత ఏఎం రత్నం వల్లే ప్రాజెక్ట్ పూర్తయ్యిందని స్పెషల్‌గా గుర్తు చేశారు. వీటన్నింటినీ బట్టి, క్రిష్, పవన్ మధ్య విభేదాలూ లేవు, ఎటువంటి నెగటివ్ అనుమానాలు పెట్టుకోనవసరం లేదని అభిమానులు చెబుతున్నారు. క్రిష్ ప్రస్తుతం అనుష్క శెట్టి నటిస్తున్న 'ఘాటి' సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. త్వరలో సెప్టెంబర్‌లో విడుదల చేయాలనే ప్లాన్ లో ఉన్నారని టాక్. అదే సమయంలో, బాలకృష్ణతో కలిసి అదిత్య 369 సీక్వెల్ చేసే అవకాశం ఉందని కూడా వార్తలు వస్తున్నాయి. కానీ దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.



# రుక్మిణి భాగ్య శ్రీ.. ఫైట్ తప్పేలా లేదు..!



టాలీవుడ్ లో కొత్త అందాలు పలకరిస్తున్నాయి. తమ అందంతోనే కాదు అభినయంతో కూడా మెప్పించేందుకు హీరోయిన్స్ పోటీ పడుతున్నారు. ఆల్రెడీ స్టార్ హీరోయిన్స్ గా ఉన్న వాళ్లు ఉన్నారు. వాళ్లకి పోటీగా కొత్త భామలు తమ సత్తా చాటాలని చూస్తున్నారు. ముఖ్యంగా నెక్ట్స్ రాబోయే సినిమాలతో ఇద్దరి భామల మధ్య టాలీవుడ్ లో గట్టి పోటీ ఉండేలా ఉంది. ఇంతకీ ఎవరా ఇద్దరు.. ఆ ఇద్దరి మధ్య పోటీ ఎందుకన్నది చూద్దాం. బచ్చన్ బ్యూటీ భాగ్యం.. మిస్టర్ బచ్చన్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది భాగ్య శ్రీ బోర్స్. రవితేజ సరసన నటించిన ఈ అమ్మడు ఆ సినిమా తర్వాత వరుస ఛాన్స్ లు అందుకుంటుంది. త్వరలో కింగ్ డం తో రాబోతున్న అమ్మడు నెక్ట్స్ రాం ఆంధ్రా కింగ్ తాలూకా లో నటిస్తుంది. ఈ సినిమాలతో అమ్మడు కచ్చితంగా టాక్ ఆఫ్ ది టాలీవుడ్ గా మారుతుందని చెప్పొచ్చు. దుల్కర్ సల్మాన్, రానా నటిస్తున్న కాంత సినిమాలో కూడా భాగ్య శ్రీ నటిస్తుంది. గ్లామర్ షో విషయంలో కూడా భాగ్యం వెనక్కి తగ్గేదేలే అన్నట్టుగా ఉంది. సినిమాలే కాదు సోషల్ మీడియాలో కూడా తన అప్డేట్స్ తో సత్తా చాటుతుంది అమ్మడు. సప్త సాగరాల రుక్మిణి.. కన్నడ నుంచి వచ్చిన రుక్మిణి వసంత్ కి టాలీవుడ్ లో మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. అమ్మడు నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమా చేసినా అది ఎవరు పట్టించుకోలేదు. కానీ అమ్మడు నెక్ట్స్ ఎన్ టీ ఆర్ తో డ్రాగన్ సినిమా చేస్తుంది. ఈ సినిమాను ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేస్తున్నారు. తారక్ తో సినిమా అంటే రుక్మిణి రేంజ్ మారినట్టే లెక్క. అదే కాదు మరో సినిమాకు రుక్మిణి వసంత్ డిస్కషన్ లో ఉందని టాక్. మొత్తానికి రుక్మిణి వసంత్ కూడా తెలుగులో మంచి అవకాశాలు అందుకుంటుంది. ఆల్రెడీ తమిళ్ లో సినిమాలు చేస్తున్న రుక్మిణి తెలుగులో కూడా తన సత్తా చాటాలని చూస్తుంది. ఐతే భాగ్య శ్రీ, రుక్మిణి ఇద్దరు కూడా ఒకరికొకరు పోటీ పడేలా ఉన్నారు. ఇద్దరికి వరుస సినిమాలు మంచి క్రేజ్ తెస్తున్నాయి. ఆల్రెడీ టాప్ లో ఉన్న హీరోయిన్స్ కి ఏమాత్రం తగ్గకుండా ఈ ఇద్దరు పోటీ ఇచ్చేలా ఉన్నారు. కింగ్ డమ్ తో భాగ్య శ్రీ.. డ్రాగన్ తో రుక్మిణి ఇద్దరు కూడా టాప్ లీగ్ లోకి రావాలని చూస్తున్నారు. మరి ఈ ఇద్దరిలో ఎవరు ముందు ఎవరు వెనక అవుతారన్నది చూడాలి.



## దివి స్టన్నింగ్ లుక్!

టాలీవుడ్‌లో గ్లామర్‌తో పాటు అటిట్యూడ్‌కి కూడా ఓ రేంజ్ క్రేజ్ తెచ్చుకున్న యంగ్ బ్యూటీ దివి వాద్య. బిగ్‌బాస్ షోతో పాపులర్ అయిన ఈ గ్లామరస్ బ్యూటీ ఆ తర్వాత సినిమాలు, ఫ్యాషన్ షోస్, వెబ్ కంటెంట్‌తో మంచి హైప్ తెచ్చుకుంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో దివి చేసే ఫోటోషూట్లు తరచూ వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా బాలి ట్రిప్‌లో ఆమె వేసుకున్న గ్రీన్ డ్రెస్‌లో ఆమె పెట్టిన ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో హీటెక్కిస్తున్నాయి. గ్రీన్ మల్టీషేడెడ్ డిజైనర్ అవుట్‌ఫిట్‌లో దివి చేసిన ఈ ఫోటోషూట్ గ్లామర్, నేచురల్ వాతావరణం కలబోతగా ఆకట్టుకుంటోంది. ఫీల్డ్ బ్యాక్‌డ్రాప్ మధ్యలో ఆ డ్రెస్‌లో ఆమె చలాకీగా ఇచ్చిన పోజులు అందాన్ని ఓ కొత్త కోణంలో చూపిస్తున్నాయి. తళతళలాడే స్కిన్ టోన్, లాంగ్ హెయిర్, సింపుల్ మేకప్‌తో దివి ఇచ్చిన అటిట్యూడ్ కూడా ఈ లుక్స్‌కు హైలైట్ అయ్యింది. ఈ గ్లామరస్ లుక్ బికినీకి ఏమాత్రం తీసిపోనిది అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. దివి కెరీర్ విషయానికి వస్తే, మోడలింగ్ ద్వారా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఈ బ్యూటీ, బిగ్‌బాస్ షో ద్వారా మాస్ ఆడియెన్స్‌కి పరిచయమైంది. ఆ తర్వాత 'ఏటిఎం', 'రుద్రంగి' వంటి సినిమాల్లో సపోర్టింగ్ రోల్స్ చేసింది. అయితే ఆమె అందానికి టాలీవుడ్‌లో ఇంకా అంతగా క్లిక్కయ్యే రోల్స్ రాలేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఆమె క్రేజ్ రెట్టింపైపోతోంది. ఈ మధ్యకాలంలో దివి ఓటీటీ ప్లాట్‌ఫార్మ్‌లపై కూడ కొన్ని వెబ్ షోస్, షార్ట్ ఫిలిమ్స్‌లో నటిస్తోంది. ట్రెడిషనల్ నుండి ట్రెండీ ఫ్యాషన్ వరకూ ఆమె ఫోటోషూట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. గ్లామర్‌తో పాటు క్యారెక్టర్ నెరేటివ్ ఉన్న పాత్రలపై దివి ఆసక్తిగా ఉంది. తనను నటిగా నిరూపించుకోవాలన్న ఆతృత ఆమె పనితనంలో స్పష్టంగా కనిపిస్తోంది.

# ప్యారడైజ్ దసరా గిఫ్ట్ కోసమే..?

న్యాచురల్ స్టార్ నాని ప్యారడైజ్ పనుల్లో బిజీగా ఉన్నాడు. శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా మిగతా కాస్టింగ్ ఎవరన్నది ఇంకా వెల్లడించలేదు. దసరా నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ సినిమా నిర్మిస్తున్నారు. ప్యారడైజ్ ఫస్ట్ స్టేట్మెంట్ తోనే నాని సర్ ప్రైజ్ చేశాడు. తన రా అండ్ మాస్ స్టేట్మెంట్ తో సినిమా రేంజ్ ఏంటన్నది చూపించాడు నాని. ఐతే ఫస్ట్ టీజర్ అదిరిపోగా సినిమాపై అంచనాలు కూడా భారీగా పెంచింది. ఐతే ప్యారడైజ్ సినిమా రెండో టీజర్ ఎప్పుడని ఫ్యాన్స్ అడుగుతున్నారు. దసరాకి ప్యారడైజ్ నుంచి ఏదైనా అప్డేట్ ఉండొచ్చా అనే చర్చ నడుస్తుంది. సినిమాను నెక్ట్స్ మార్చి రిలీజ్ లాక్ చేశాడు నాని. ఎట్టి పరిస్థితుల్లో అనుకున్న డేట్ కి సినిమా వచ్చేలా ప్లాన్ చేస్తున్నారట. నాని ప్యారడైజ్ లో కథానాయిక ఎవరన్నది ఇంకా తెలియలేదు. అసలు ఎవరిని తీసుకోవాలని అనుకుంటున్నారన్న క్లూ కూడా బయటకు రాలేదు. ప్యారడైజ్ సినిమాలో నాని సర్ ప్రైజ్ రోల్ లో కనిపిస్తాడట. ఫస్ట్ టీజర్ తోనే రెండు జడలతో నాని ఇచ్చిన షాక్ తెలిసిందే. అంతేకాదు సినిమా ఎంత ఒరిజినల్ గా ఉంటుందో అందులోని డైలాగ్స్ కూడా అదే రేంజ్ లో ఉండేలా ఉన్నాయి. సెన్సార్ కి ఈ సినిమా బాగా పనిచెప్పేలా ఉందని టీజర్ చూస్తేనే అర్ధమవుతుంది. పాన్ ఇండియా స్టార్.. ప్యారడైజ్ సినిమా దసరా గిఫ్ట్ కోసమే నాని అంతా రెడీ చేస్తున్నాడట. ఈసారి టీజర్ లో మరింత వైల్డ్ గా క్రేజీగా ప్లాన్ చేస్తున్నాడట నాని. శ్రీకాంత్ ఈ సినిమాతో కచ్చితంగా పాన్ ఇండియా స్టార్ డైరెక్టర్స్ లో ఒకడిగా మారతాడని అంటున్నారు. ఈ సినిమా పూర్తి చేసి నాని సుజిత్ డైరెక్షన్ లో సినిమా చేయనున్నాడు. నాని ప్యారడైజ్ సినిమా షూటింగ్ అంతా కూడా చాలా సీక్రెట్ గా చేస్తున్నారట. సినిమాలో యాక్షన్ ఘట్టాలు కూడా సంథింగ్ స్పెషల్ అనిపిస్తాయట. తెలుగు తెర మీద ఇదివరకు ఎప్పుడు చూడని ఒక కథతో నాని శ్రీకాంత్ ప్యారడైజ్ వస్తుందని అంటున్నారు. ఐతే ఈ సినిమా కథకు కొన్ని రియల్ ఇన్సిడెంట్స్ కూడా రిఫరెన్స్ అని తెలుస్తుంది. నానిని మరోసారి టాప్ రేంజ్ లో నిలబెట్టేలా ప్యారడైజ్ ఉంటుందని అంటున్నారు. ఈ సినిమాలో నాని క్యారెక్టరైజేషన్ ఏకంగా నేషనల్ అవార్డ్ కూడా తెచ్చినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని అంటున్నారు.



Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986